## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:300 | ఆదివారం,జూన్ 1,2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## కవిత వ్యవహారం.. అదంతా ఫ్యామిలీ డ్రామా: బండి సంజయ్



భారాస ఎమ్మెల్సీ కవిత వ్యవహారం అంతా ఫ్యామిలీ డ్రామా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. 2 లో

## ఆపరేషన్ సిందూర్‌పై మేం రాజకీయం చేయడం లేదు:



2 లో

# రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు కమిటీ



- పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేయండి
- కళాశాలలు, దేవాలయ భూముల్లో పరిశీలించండి
- తగిన విధంగా బడ్జెట్ రూపకల్పన
- అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో శనివారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. గడువులోగా కమిటీ- పూర్తిస్థాయి ప్రణాళికతో ఉండాలని సిఎం ఆదేశం ఇచ్చారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా, వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని, అందుబాటులో ఉన్న స్థలాలు గుర్తించాలని కోరారు. కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని సిఎం అన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు- చేయాలని సూచించారు. ఇందు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు- చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. 2లో..

## వెనుకబడిన వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం:

»ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.



2లో..

# పేదల సంక్షేమమే కూటమి లక్ష్యం



2లో

- సకాలంలో పెన్షన్లు ఇచ్చి ఆదుకుంటున్నాం
- దేశంలో ఎక్కడా లేని విధంగా ఎపిలోనే పెన్షన్లు
- జూన్ 1 నుంచి రేషన్ షాపుల్లో సరుకులు
- గత ప్రభుత్వంలో అనేక అవతకతవకలు
- కోనసీమ పర్యటనలో సిఎం చంద్రబాబు


కూటమి ప్రభుత్వం పేదల పక్షమని, తమ లక్ష్యం వారిని ఆదుకోవడమేనని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పేదలను ఆదుకునేందుకు వీలుగు పెన్షన్ మొత్తాన్నిపెంచడమే గాకుండా సకాలంలో అందిస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడా ఇలాంటి సౌకర్యం లేదన్నారు.

## కొత్త విధానంతో..

## రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట: డిప్యూటీ సీఎం పవన్

- జూన్ 1 నుంచి ప్రతి పేద కుటుంబానికి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ.
- మూసివేసిన చౌక ధరల దుకాణాలు తిరిగి తెరవబడతాయి.
- ప్రతి నెలా 1-15 తేదీల వరకు ఉదయం 8-12, సాయంత్రం 4-8 గంటల వరకు అందుబాటులో.
- ఇంటింటికీ రేషన్ డెలివరీలో వైఫల్యం, ప్రజల ఇబ్బందులు.
- అక్రమ బియ్యం రవాణాను అరికట్టేందుకు చర్యలు.
- దివ్యాంగులు, వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ డెలివరీ.

మిగతాది 2లో



# కేసీఆర్‌కు ఒక కన్ను భారాస .. రెండో కన్ను జాగృతి సంస్థ



హైదరాబాద్: తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పనిచేసిందని భారాస ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన 'తెలంగాణ జాగృతి' నూతన కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 2లో..

# సంపాదకీయం

## భారత ప్రస్థానం: జాలువారిన జ్ఞాపకాలు

గోపాల్‌కృష్ణ గాంధీ జీవన యాత్ర అష్ట పదులలోకి ప్రవేశించనున్నది. 22 ఏప్రిల్ 2020న ట్విట్టర్‌పై (అప్పటికింకా అది Xగా మారలేదు) ఒక థ్రెడ్ (ట్వీట్‌ల పరంపర)ను పోస్ట్ చేశాను. 'మన మధ్య నడయాడుతున్న ఒక విశిష్ట భారతీయుని 75వ జన్మదినోత్సవ సందర్భమిది: ఆ ప్రముఖుడు ప్రజాసేవకుడు, దౌత్యవేత్త, రచయిత, విద్వజ్జుడు గోపాల్‌కృష్ణ గాంధీ'. మాతృదేశానికి ఆయన అందించిన సేవలు, ఆకర్షణీయమైన వ్యక్తిత్వం, సౌహార్ధపూర్వకమైన నడవడి గురించి ప్రస్తుతిస్తూ చివరకు ఆయనకు నేను వ్యక్తిగతంగా ఎలా రుణపడి ఉన్నదీ పేర్కొన్నాను. ఆధునిక భారతదేశ చరిత్ర, మహాత్మాగాంధీ గురించి మరెవ్వరి కంటే కూడా ఎక్కువగా ఆయన నాకు బోధించారు'.

ఐదు సంవత్సరాలు గడిచిపోయాయి. మరి మూడు రోజుల్లో గోపాల్ 80వ వసంతంలోకి వెళ్లనున్నారు. ఇప్పుడు ఆయన, తన సొంత జీవన ప్రస్థానంతో సమాంతరంగా సాగిన మన సమున్నత ప్రజాస్వామిక గణతంత్ర రాజ్య పురోగతి, తిరోగతిపై ఒక జ్ఞానదాయక గ్రంథాన్ని కానుకగా అందించడం ద్వారా నన్ను (ఇంకా ఎంతో మంది భారతీయులను) మరెంతగానో రుణగ్రస్తుడిని చేసుకున్నారు. తన విస్తృత అధ్యయనం, భారత్ గురించిన ప్రగాఢమైన అవగాహనతో చారిత్రక ఘటనల వృత్తాంతాలతో మేళవించిన వ్యక్తిగత జ్ఞాపకాల విలక్షణ చరిత్ర అది. ఆయన వచనం అద్భుతమైనది. మన ఆలోచనాశీలతను సునిశితం చేసేది, రచయిత స్ఫూర్తిదాయక జీవిత గమనాన్ని, మన రిపబ్లిక్ సమున్నత, సంక్షోభ భరిత ప్రస్థానాన్ని, మునుపెన్నడూ చూడని చాలా అరుదైన ఛాయచిత్రాలతో సహా అక్షరీకరించిన గ్రంథమది. హిందీ, ఇంగ్లీష్, బెంగాలీ, తమిళ చలనచిత్రాల గురించిన ప్రేమపూర్వకమైన ప్రస్తావనలు ఎన్నో ఉన్నాయి. సాహిత్యం, వైదుష్యం, ప్రజాసేవతో పాటు సినిమాలు సైతం ఆయన జీవితాన్ని ప్రభావదాయకంగా తీర్చిదిద్దాయన్నది స్పష్టం.

గోపాల్ తాజా గ్రంథం Undying Light : A Personal History of Independent India స్వతంత్ర భారత తొలి సంవత్సరాలను, ప్రత్యేకించి మహాత్ముని చివరి నిరాహార దీక్షలు, ఆయన బలిదానం, నెహ్రూ%–%పటేల్ మధ్య విభేదాలు, దేశ హితానికై వారి సమన్వయ కృషి గురించి విశదమైన కథనాలతో ప్రారంభమవుతుంది. ఆ తరువాత కాలక్రమానుసారంగా ప్రతి సంవత్సరం గురించి క్లుప్త, ఉల్లాసకరమైన కథనాలతో కొనసాగి, చివరి దశాబ్దంన్నర కాలం గురించి ఒక ఏకీకృత అధ్యాయంతో ముగుస్తుంది.

స్వాతంత్ర్య ఆగమనం, దేశ విభజన తరుణంలో జన్మించిన గోపాల్‌కృష్ణ గాంధీ మన రిపబ్లిక్‌తో పాటు ఎదుగుతూ వచ్చారు. దేశభక్తి ప్రపూరితులైన తల్లిదండ్రులు దేవదాస్ (మహాత్ముని కుమారుడు), లక్ష్మి (రాజాజీ కుమార్తె) ఆయన మేధో పరిణామాన్ని ప్రభావితం చేశారు. తన తోబుట్టువులు తార, రాజ్‌మోహన్, రామచంద్ర గురించి కూడా గోపాల్ అవ్యాజ ప్రేమాదరాలతో రాశారు. ఇంకా వివాదాస్పద ప్రధానమంత్రులు, లోక విఖ్యాతులుకాని ఉపాధ్యాయులు, సంఘ సేవకులు, ఎంతో మంది ఆసక్తిదాయక ప్రభావశీల వ్యక్తుల గురించిన విశేషాలు కూడా మనకు గోపాల్ గ్రంథం ద్వారా తెలుస్తాయి. గోపాల్ తన మాతామహుడు చక్రవర్తుల రాజగోపాలాచారి (రాజాజీ) గురించి సహజంగానే ప్రముఖ ప్రాధాన్యంతో రాశారు. స్వతంత్ర భారతదేశంలో అత్యున్నత పదవిని అధిష్టించిన రాజాజీ, తన రాజకీయ జీవితోన్నతికి బాటలు వేసిన భారత జాతీయ కాంగ్రెస్‌ను విడనాడి 'స్వతంత్ర పార్టీ' అనే ప్రతిపక్షాన్ని వ్యవస్థాపించారు. 'తన జీవితంపై ఏకైక అతి పెద్ద ప్రభావం' తన మాతామహుడేనని గోపాల్ వివరించారు.

గోపాల్ పదే పదే ప్రస్తావించిన రెండో వ్యక్తి సాటిలేని సంగీత విదుషీమణి ఎమ్ఎస్ సుబ్బులక్ష్మి. కుటుంబ స్నేహితురాలు అయిన సుబ్బులక్ష్మి సంగీతం, సమున్నత వ్యక్తిత్వం గోపాల్ జీవితంపై ఒక అజరామరమైన ప్రభావం. ఆయనను బాగా ప్రభావితం చేసిన మూడో వ్యక్తి జయప్రకాశ్ నారాయణ్. ఆయన పరిపూర్ణ చిత్తశుద్ధి, ప్రశాంత వక్తృత్వం, ముఖ వర్చస్సు, అన్నిటినీ మించి ఆయన ఆంగ్ల భాషా గరిమ తనను బాగా ప్రభావితం చేశాయని గోపాల్ రాశారు. భారత్%–%చైనా సంఘర్షణ కాలంలో తన అభిమాని ఆహ్వానంపై జయప్రకాశ్ ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్ కళాశాలలో ఒక ఉపన్యాసం వెలువరించారు. 'స్వాతంత్ర్యోద్యమ కాలంలో జాతీయవాదం అంటే వలసపాలన నుంచి విముక్తికై పోరాడడం, కోల్పోయిన ఆత్మగౌరవాన్ని పునః సాధించుకోవడం, స్వావలంబన అహింసాత్మకంగా శాసనోల్లంఘన చేయడంగా వర్ధిల్లిందని చెప్పారు. స్వాతంత్ర్య సాధన అనంతరం అసహనం, యుద్ధోన్మాదం, ఇరుగు పొరుగు దేశాలను బెదిరించడం, శ్రుతి మించిన దేశభక్తిని జాతీయ వాదంగా అర్థం చేసుకుంటున్నారని జయప్రకాశ్ ఆవేదన వ్యక్తం చేశారు'.

గోపాల్ మనో ప్రపంచం నుంచి జాలువారిన ఈ జ్ఞాపకమూ, 1960ల్లో ప్రభుత్వ వ్యవహారాల్లో ఆంగ్లభాష వాడకాన్ని పూర్తిగా త్యజించేందుకు జరిగిన ప్రయత్నాలపై కథనమూ రెండూ నేరుగా వర్తమానంతో సంభాషించేవే. గోపాల్ ఇలా రాశారు: 'నేను బాధతప్త హృదయంతో నలిగిపోయాను. హిందీని అభిమానిస్తాను, అయితే దాని సామ్రాజ్యవాద డాంబికాన్ని ద్వేషిస్తాను. భాష విషయమై రాజాజీ భావాలతో ప్రభావితుడిని అయిన నేను అధికార భాషగా ఇంగ్లీష్‌కు స్వస్తిచెప్పాలన్న ప్రతిపాదనను ఎటువంటి మినహాయింపు లేకుండా తీవ్రంగా వ్యతిరేకించాను'.

గోపాల్‌కృష్ణ గాంధీ 'Undying Light : A Personal History of Independent India' స్వతంత్ర భారతదేశ ప్రస్థానాన్ని వివరించింది. ఈ విశిష్ట కథనం, జాతి గమనాన్ని ప్రభావితం చేసిన ప్రధాన సంఘటనలు, వివాదాలను వ్యాఖ్యాన సహితంగా వర్ణించింది. ఈ నేపథ్యంలో, కర్ణాటక సంగీత కచేరిలో గాత్ర విద్వాంసుడికి వాద్య సహకారం అందించే వాయులీన వాద్యకారుడు సృజించే నాద లయలా, గోపాల్ స్వీయ జీవనయానం మనకు అవగతమవుతుంది. ఐఏఎస్ అధికారిగా గోపాల్ ఉద్యోగ జీవితం గ్రామీణ తంజావూరు ప్రాంతంలో ప్రారంభమయింది. ఆ తొలినాళ్లలో ఆయన ఒక సిరియన్ క్రైస్తవుడు, ఒక తమిళ జైనుడు, ఒక ముస్లిమ్‌తో కలిసి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. ఆ ఉద్యోగ జీవితం ఉచ్ఛదశలో రాష్ట్రపతి కార్యదర్శిగా, పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా పనిచేశారు. ఆ తరువాత మూడు ఖండాలలో నాలుగు దేశాలలో ఐదు వేర్వేరు దౌత్య బాధ్యతల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించారు. ఈ ఉన్నత విధుల నిర్వహణ గురించి గొప్ప ఖచ్చితత్వం, స్పష్టతతో గోపాల్ రాశారు. దక్షిణాఫ్రికా, శ్రీలంక రాజకీయాలపై ఆయన ఆలోచనాత్మకమైన వృత్తాంతాలు ఎంతో విలువైనవి.

తమిళులు, బెంగాలీలు, ఢిల్లీవాలాలు ఆయనకు బాగా సుపరిచితులే అయినప్పటికీ ఈ సువిశాల భారతదేశంలోని సకల సామాజిక, సాంస్కృతిక వైవిధ్యాల గురించి గోపాల్‌కు మంచి అవగాహన ఉన్నది. ఈశాన్య భారత సమస్యాత్మక సరిహద్దు ప్రాంతాలు, కశ్మీర్‌కు గోపాల్ తన కథనంలో సముచిత ప్రాధాన్యమిచ్చారు. ఆయన '%ఖఅఎఎఅఅస్త్ర రాఅస్త్రష్ట్రీ%' పలు ఆసక్తికరమైన ఉదంతాలను వెల్లడించింది. హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనమైన తరువాత రాజాజీ, ఆయన కుమార్తె నామగిరి హైదరాబాద్‌ను సందర్శించారు. ఆ సందర్భంగా గవర్నర్ %–%జనరల్ కుమార్తెకు నిజాం నవాబు వజ్రాలు పొదిగిన ఒక నెక్లెస్‌ను బహుమానంగా ఇచ్చారు. అయితే రాజాజీ ఆ ఆభరణాన్ని తీసుకునేందుకు అంగీకరించలేదు. వితంతువు అయిన తన కుమార్తెకు అటువంటి విలువైన ఆభరణాన్ని ఇవ్వటం సుముచితం కాదని రాజాజీ అభిప్రాయపడ్డారు. ఆ తరువాత నామగిరి తన తండ్రి వైఖరిని ఆక్షేపించారు. వజ్రాల నెక్లెస్‌ను తిరిగి ఇచ్చివేస్తూ 'మేము గాంధీ గారి శిష్యులం. అంత ఖరీదైన వస్తువులు మాకు అవసరం లేదు' అని చెప్పి ఉండవలసింది.

గాంధీ, రాజాజీల మనుమడుగా గోపాల్‌కు తమ కుటుంబ విశిష్ట నేపథ్యం గురించి, ఆ గొప్పదనం తన జీవితోన్నతికి ఎలా దోహదం చేసిందో, అప్పుడప్పుడూ ఎలా ఆటంకమయిందో గోపాల్‌కు బాగా తెలుసు. న్యూఢిల్లీలోని తమ స్వగృహానికి నిత్యం ఎంతో మంది అసాధారణ వ్యక్తులు వస్తూ పోతుండడాన్ని బాల్యం నుంచి సన్నిహితంగా పరిశీలించిన గోపాల్ ఇలా రాశారు: 'హరిజన సేవ' విషయమై మా కుటుంబానికి ఉజ్వలమయిన యశస్సు ఉన్నది. అయితే మా కుటుంబ సన్నిహిత, స్నేహితులలో దళిత వ్యక్తి ఎవరూ లేరు. అవును, ఒక దళితుడు కూడా లేదు. మాకు ముస్లిమ్ క్రిస్టియన్, సిక్కు స్నేహితులు ఉన్నారు. అమెరికాలో ఆఫ్రికన్ అమెరికన్లు

## కవిత వ్యవహారం.. అదంతా ఫ్యామిలీ డ్రామా: బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: భారాస ఎమ్మెల్సీ కవిత వ్యవహారం అంతా ఫ్యామిలీ డ్రామా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ జరుగుతోందని ఎద్దేవా చేశారు. "భారాసలో చార్‌పత్తా ఆట నడుస్తోంది. కల్వకుంట్ల సినిమాకు ప్రొడక్షన్ చేస్తున్నది కాంగ్రెస్. భాజపా–భారాస ఎప్పుడూ కలవవు. కవిత అరెస్టు జరగకుండా ఉండేందుకు మా పార్టీతో కలిసేందుకు ప్రయత్నించారు. అవినీతి భారాసతో భాజపా కలవదు. కాంగ్రెస్–భారాస మాత్రమే కలిసి పనిచేశాయి.

వేములవాడ రాజన్న గోశాలలో కోడెలు చనిపోవడం బాధాకరం. ఈ ఘటనపై ఈవోతో మాట్లాడతాను. కోడెల సంఖ్యకు అనుగుణంగా గోశాలను విస్తరించాలి. రాజన్న ఆలయం నిధులను మాజీ సీఎం వేరే చోట ఖర్చు చేశారు. మన సైన్యం ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయి. పాక్‌పై యుద్ధం ఇంకా కొనసాగుతుందని ప్రధాని మోదీ చెప్పారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించే వరకు యుద్ధం కొనసాగుతుంది " అని బండి సంజయ్ అన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌పై మేం రాజకీయం చేయడం లేదు: మంత్రి ఉత్తమ్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: వాయుసేనకు ఫైటర్ జెట్స్, ఆయుధాలు సరైన సమయానికి అందేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. "రఫేల్ విమానాలు కూలాయని రాహుల్ చెబితే దేశ వ్యతిరేకులు అన్నారు. రఫేల్ విమానాలు కూలాయని సీడీఎస్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. సీడీఎస్ వ్యాఖ్యలపై ఏం చెప్తారు.. ఆయన్ని దేశ వ్యతిరేకి అంటారా? పాకిస్థాన్ ఫైటర్ జెట్స్ ఎన్ని కూలాయో కూడా స్పష్టం చేయాలి. సరిపడా యుద్ధ విమానాలు లేవు .. ఇది దేశానికి మంచిది కాదు. ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ రాజకీయం చేయడం లేదు. యుద్ధ విషయాలు ప్రపంచానికి బహిరంగంగానే చెప్పాలి. విజయాలతో పాటు లోటుపాట్లను కూడా ప్రజలకు చెప్పాలి" అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట: డిప్యూటీ సీఎం పవన్

మొదటి పేజీ తరువాయి

అమరావతి: జూన్ 1 నుంచి ప్రతీ పేద కుటుంబానికి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరకులు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఇకపై ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4గంటల నుంచి 8గంటల వరకు చౌక ధరల దుకాణాలు అందుబాటులో ఉంటాయన్నారు.

"పేదలకు రేషన్ సరకులు అందించే చౌకధరల దుకాణాలను గత ప్రభుత్వం మూసివేసింది. ఇంటింటికీ అందిస్తామని రూ.1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేశారు. ఇంటింటికీ ఇవ్వడం మానేసి నెలలో ఒకటి రెండ్రోజులు మాత్రమే జంక్షన్లలో వాహనం నిలిపి ఇవ్వడంతో ఎంతో మంది పేదలు సరకులు అందక ఇబ్బందులు పడ్డారు. ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకొని, చిరుద్యోగాలకు సెలవులు పెట్టుకోవాల్సి వచ్చేది. మిగిలిన రేషన్ బియ్యం, సరకులను అక్రమంగా తరలిస్తున్న విషయం సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరిపింది. వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని కాకినాడ, విశాఖ పోర్టుల్లో పట్టుకుంది. వీటిని అరికట్టేందుకు చౌకధరల దుకాణాల ద్వారా పేదలకు నిత్యావసరాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరకులు అందించే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది" అని పవన్ కల్యాణ్ తెలిపారు.

## పేదల సంక్షేమమే కూటమి లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

కోనసీమజిల్లాలోని చెయ్యేరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం పర్యటించారు. కాట్రేనికోన మండలం చెయ్యేరులో లబ్దిదారులకు సీఎం పెన్షన్లను పంపిణీ చేశారు. అనంతరం ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఒక రోజు ముందుగానే రాష్ట్రంలో పెన్షన్లు పంపిణీ చేశామని.. ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లోనే పెన్షన్లు ఇస్తున్నామని అన్నారు. ఇదీ.. పేదల కోసం ప్రభుత్వం పనిచేసే తీరు అని చెప్పుకొచ్చారు. హామీ ఇచ్చిన ప్రకారం అధికారంలోకి రాగానే పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచామని అన్నారు. 64 లక్షల మందికి ప్రతినెల 1వ తేదీనే పెన్షన్లు అందిస్తున్నామన్నారు.రాష్ట్రంలో ఇప్పటికే 90 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి అయినట్లు వెల్లడించారు. త్వరలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. రేషన్ వాహనాల పేరుతో అరాచకం చేశారని మండిపడ్డ సీఎం.. జూన్ 1నుంచి రేషన్ షాపుల్లో బియ్యం సరఫరా చేయనున్నట్లు– తెలిపారు. పేరుకు మాత్రమే డోర్ డెలివరీ అని.. ఆ బియ్యాన్ని అక్కడే తీసుకుని కాకినాడ పోర్టుకి ఎగుమతి చేశారని ఆరోపించారు.గత ప్రభుత్వంలో మాఫియా చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రానికి నేర చరితులు వచ్చారని.. దానికి రాజకీయ ముసుగు తొడిగారని వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక ఉగ్రవాదులు సమాజాన్ని

అతలాకుతలం చేయాలని అనుకుంటున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం పేదలకు కనీవినీ ఎరుగని రీతిలో సహాయం చేసిందన్నారు. రూ.34 వేల కోట్లు– పింఛన్ల కోసం ఇచ్చామని తెలిపారు.దేశంలో ఎక్కడా తమ ప్రభుత్వం ఇచ్చినట్లు– పెన్షన్లు ఇవ్వడం లేదని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పేదల కోసం ఆలోచించాలన్నారు. భగవంతుడు కనికరిస్తే భవిష్యత్తులో పింఛన్లు పెంచుతామని ప్రకటించారు. గత వైసీపీ ప్రభుత్వం వితంతు పింఛన్లు ఇవ్వలేదని.. తాము వచ్చాక 71,380 మందికి పెన్షన్ ఇచ్చామన్నారు. ధనిక రాష్ట్రం మహారాష్ట్రలో పెన్షన్ రూ. 1000, తెలంగాణలో రూ.2500 మాత్రమే పింఛన్లు ఇస్తున్నారన్నారు. అధిక పెన్షన్ ఇచ్చే ఏ–కై–క రాష్ట్రం ఏపీ అని తెలిపారు. 3 నెలల పెన్షన్ ఒకేసారి తీసుకునే అవకాశం ఇచ్చామన్నారు. మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 5 లక్షల మంది వర్క్ ఫ్రమ్ హోమ్ కింద ఉద్యోగం చేస్తున్నారని తెలిపారు. ఉచిత సిలెండర్ల కోసం నాలుగు నెలలకోసారి అకౌంట్‌లో డబ్బులు జమ అవుతున్నాయన్నారు. రూ.1200 కోట్లతో రాష్ట్రంలో రోడ్లు రిపేర్ చేశామన్నారు. 203 అన్నా క్యాంటీ–న్లో భోజనం అందిస్తున్నామన్నారు. రూ.1674 కోట్లు– పాత ధాన్యం బకాయిలు చెల్లించామని తెలిపారు. నియోజకవర్గంలో 10 వేల సోలార్ కనెక్షన్లు ఏర్పాటు– చేయకపోతే ఎమ్మెల్యే పవర్ కట్ చేస్తామని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ చాలా ప్రమాదకరమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో విచ్చల విడిగా లభ్యమయ్యాయని మండిపడ్డారు. శాటిలైట్ డ్రోన్స్ ద్వారా గంజాయి నిర్మూలన చేస్తున్నామన్నారు. స్కూళ్లు తెరిచేలోగా ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని మరోసారి స్పష్టం చేశారు. దేశంలో దక్షిణాది రాష్ట్రాల్లో్ర జనాభా తగ్గిపోయిందని.. రాష్ట్రంలో జనాభా పెరగాలన్నారు. జూన్ నుంచి అన్నదాత సుఖీభవ అమలు చేయనున్నట్లు– తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలులోకి తీసుకురానున్నట్లు– చెప్పారు. కడప మహానాడులో తన జీవితంలో చూడని స్పందన చూశానని అన్నారు. ఎప్పటికీ ఈ ప్రభుత్వాన్ని

## రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు కమిటీ

మొదటి పేజీ తరువాయి

నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు– చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ఈ సంధ్భంగా సీఎం పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ప్రభుత్వం ఖరారు చేయనుంది. ఈ సమీక్షా సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశుపోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. మరోవైపు.. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు– చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్‌లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

మొదటి పేజీ తరువాయి

పాల్వంచ: ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆయా వర్గాలకు రాజకీయ అధికారం కల్పించేందుకు చిత్తశుద్ధితో ఉన్నామని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో నిర్వహించిన ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దేశంలోని అన్ని రకాల వనరులను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇవ్వాలనేది కాంగ్రెస్ లక్ష్యమన్నారు.

"వెనుకబడిన వర్గాలను దృష్టిలో పెట్టుకునే కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను రూపొందిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం భూగరిష్ఠ పరిమితి చట్టం చేసింది. భూమిలేని ఎస్సీ, ఎస్టీలకు భూములు పంపిణీ చేసింది. 6.70 లక్షల ఎకరాలను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసింది. పేదలకు పంచిన భూములను వారు దున్నుకోకుండా భారాస ప్రభుత్వం అడ్డుకుంది. గిరిజనుల భూమికి సాగునీటి కోసం 'ఇందిరా సౌర గిరిజల వికాసం' పథకాన్ని ప్రారంభించాం. దీనికోసం రూ.12,500 కోట్లు కేటాయించాం. 2013లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ను తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే" అని భట్టి విక్రమార్క వివరించారు.

## కేసీఆర్‌కు ఒక కన్ను భారాస .. రెండో కన్ను జాగృతి సంస్థ

మొదటి పేజీ తరువాయి



"కేసీఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో జాగృతి సంస్థ ఏర్పడింది. ఈ సంస్థను ప్రారంభించి 18ఏళ్లు అయింది. ఇప్పటి వరకు అశోక్‌నగర్‌లో జాగృతి కార్యాలయం ఉండేది.. ఇప్పుడు బంజారాహిల్స్‌కు మార్చాం. ఇకపై ఇక్కడి నుంచే సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తాం. ఇన్నేళ్ల ప్రయాణంలో ఎందరో ఆశీస్సులు అందించారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయి. గత పదేళ్ల కేసీఆర్ పాలనకు.. ఇప్పటి కాంగ్రెస్ పాలనకు ఎంతో తేడా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా 'జై తెలంగాణ' అనాలి. అమరవీరులకు నివాళులు అర్పించాలి. కనీసం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైనా రేవంత్‌రెడ్డి.. 'జై తెలంగాణ' అనాలి.

జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారు. రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధం. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి కానీ, రాజీవ్ యువ వికాసం అని ఉండకూడదు. కేసీఆర్‌కు రెండు కళ్లలా పనిచేస్తాం.. ఒక కన్ను భారాస అయితే, రెండోది జాగృతి సంస్థ. కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోం. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. యావత్ తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్టే. ఈ రాష్ట్రానికి ఆయన ఏం చేశారో ప్రజలందరికీ తెలుసు తెలంగాణ తెచ్చిన వ్యక్తికి నోటీసులు ఇస్తారా? అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్. కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తాం. మహాధర్నాలో నోటీసుల కుట్ర మొత్తం వివరిస్తాం. గోదావరి–కావేరీ లింకేజీతో నదీ జలాలు తెలంగాణకు శాశ్వతంగా దూరమవుతాయి. బనకచర్ల ద్వారా ఏపీ ప్రభుత్వం నీళ్లు తీసుకుపోతుంటే రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారు? నదుల అనుసంధానాన్ని కేసీఆర్ వ్యతిరేకించారు. తుపాకుల గూడెం వద్ద రివర్ లింకేజీ ఉండాలని ఆయన సూచించారు. ఇచ్చింపల్లి వద్ద రివర్ లింకేజీ పెడతామని కేంద్రం చెప్పింది. జూన్ 2న నదీ జలాలపై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి. అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టాలని డిమాండ్ చేయాలి" అని కవిత డిమాండ్ చేశారు.

బంజారాహిల్స్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్, కేసీఆర్ ఫొటోలతో తెలంగాణ జాగృతి బ్యానర్ పెట్టారు. కొత్త కార్యాలయంలో బీఆర్ అంబేడ్కర్, ఆచార్య జయశంకర్, తెలంగాణ తల్లి, జ్యోతిబా ఫులే, సావిత్రిబాయి ఫులే విగ్రహాలతో పాటు అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేశారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- పేదలకు ఈరోజు పింఛన్లు పండుగ
- జూన్ లో తల్లికి వందనం రూ.15 వేలు
- ఆగస్టులో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం
- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,



**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్:-** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.నియోజవర్గం లోని కొత్త చెరువు మండలం నాగిరెడ్డిపల్లి,ఇరగం పల్లి లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పేదలకు పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ,ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ పేదలకు సకాలంలో పింఛన్ల మంజూరుకు కూటమి ప్రభుత్వం అందజేస్తొందని తెలిపారు.పేదలకు ఈరోజు పింఛన్లు పండుగ వాతావరణం నెలకొందని అన్నారు.ఇంటిలో చదువుకొనే ప్రతి విద్యార్థికి జూన్ మాసంలో రూ.15 వేలు తల్లికి వందనం అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.ఆగస్టులో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని వెల్లడించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని పేర్కొన్నారు.ఇరగాం పల్లి నుంచి తలమర్లకు సుమారు 2 .56 కిలోమీటర్లు తారు రోడ్డు రూ.94 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఏ సమస్య వచ్చినా తనకు నేరుగా లేదా వాట్సాప్ ద్వారా పిర్యాదు చేస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. మంచి చేసే ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఆశీస్సులు ఉండాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసిందని అయినప్పటికీ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తోందని పేర్కొన్నారు.అతి త్వరలో తల్లికి వందనం కింద చదువుకొనే పిల్లల తల్లి ఖాతాలోకి డబ్బులు జమ చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 18 కోట్లతో రహదారుల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎడాదిలోనే రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.అనంతరం బుక్కపట్నం మండల కేంద్రంలో కోట వీధిలో,జానకంపల్లి లో,పుట్టపర్తి మున్సిపాలిటీలోనీ కర్ణాటక నాగేపల్లి లో పింఛన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సాలెక్క గారి శ్రీనివాసులు, మండల కన్వీనర్లు శ్రీనివాసులు,రామకృష్ణ ,మల్లి రెడ్డి,ప్రధాన కార్యదర్శి గంగాధర్,మైలే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గంకల పిర్యాదుపై స్పందించిన అధికారులు

- 48 వార్డులో మసకబారిన వీధి దీపాలను మరమ్మత్తులు చేసిన ఎలక్ట్రికల్ సిబ్బంది
- వార్డులో పలుచోట్ల నూతన వీధి దీపాలు ఏర్పాటు
- కొండవాలు ప్రాంతంలో చీకటి ప్రాంతం లేకుండా పనులు నిర్వహిస్తున్న గంకల కవిత అప్పారావు



**జనసముద్రం న్యూస్, కప్పరాడ,కచరపాలెం,విశాఖపట్నం, మే 31** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 48వ వార్డులో చాలా చోట్ల వీధి దీపాలు సరిగ్గా వెలగడం లేదని,కొన్ని చోట్ల ఇది దీపాలు మసకబారడం జరిగిందని గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వచ్చిన పిర్యాదు మేరకు జీవీఎంసీ 48వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు జీవీఎంసీ ఏఈ అర్చనకు బుధవారం ఫిర్యాదు చేశారు.గంకల ఫిర్యాదు పై ఏఈ అర్చన స్పందించి గురువారం వార్డులో పర్యటన చేశారు. ఈ సందర్భంగా వార్డులో మరమ్మతులకు గురి అయిన,మసకబారిన వీధి దీపాలను తొలగించి వాటి స్థానంలో నూతన వీధి దీపాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు అధికారులతో కలిసి వార్డులో ఎక్కడెక్కడ నూతన వీధి దీపాలు ఏర్పాటు చేయాలి అనే విషయంపై పరిశీలించి వారికి వివరించారు.ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వీధి దీపాలు సరిగ్గా వెలగడం లేదని,వార్డు అంతటా కూడా కొండ ప్రాంతం కావడంతో ఇక్కడ నివసిస్తున్న నివాసితులు వారి ఇంటి ముందు వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు సదుపాయం లేక రోడ్లపై,జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాలు,ఆటోలు, వారి సొంత వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేయడంతో అక్కడ ఉన్నటువంటి వీధి దీపాలు కాంతివంతంగా వెలగకపోవడం,మసకబారిపోవడం,కొన్ని వీధి దీపాల మరమ్మత్తులకు గురి కావడం,కొన్ని వీధి దీపాలు పనిచేయకపోవడం అనేది చిల్లర దొంగలకు అదునుగా మారిందని దొంగతనాలు జరగకుండా నూతన వీధి దీపాలను ఏర్పాటు చేయాలని పిర్యాదు వచ్చిందని, ప్రజలు తనకు ఇచ్చిన ఫిర్యాదు పై జీవీఎంసీ ఏఈ అర్చనకు వార్డులో నూతన వీధి దీపాలు ఏర్పాటు చేయాలని వినతి అందజేయడం చేయడం జరిగిందన్నారు.సమస్య పై తక్షణమే పరిష్కారం చూపిన ఏఈ అర్చనకు ప్రజలు తరుపున గంకల కవిత అప్పారావు అభినందనలు తెలిపారు.వార్డు ప్రజల సమస్యపై నేరుగా పర్యటన చేసి వార్డు సమస్యలపై పోరాటం చేస్తున్న గంకల కవిత అప్పారావుకు వార్డు ప్రజలు హర్షధ్వనులు తెలిపారు.

## మద్దిలపాలెం నూతన అధ్యక్ష కార్యదర్శులుగా డి అప్పలరాజు పి వెంకట్రావు ఎన్నిక



**జనసముద్రం న్యూస్, మద్దిలపాలెం, విశాఖపట్నం, జనసముద్రం న్యూస్, మే 31**

మద్దిలపాలెం, ఆరిలోవ, మధురవాడ ప్రాంతాల ఉమ్మడి మద్దిలపాలెం జోన్ కమిటీగా శుక్రవారం 10వ మహాసభ పిఠాపురం కాలనీ సీతారాం ఏచూరి భవనంలో జరిగింది. 16 మంది ఆఫీస్ బేరర్స్, మరో 17 మందతోకమిటీ ఎన్నికయింది. మహాసభలో నూతన అధ్యక్షులుగా డి అప్పలరాజు, కార్యదర్శి గా పి వెంకటరావు, కోశాధికారిగా ఎం సి హెచ్ అప్పుడు , ఉపాధ్యక్షులు గా పి. రాజకుమార్, జె.ఆర్. నాయుడు, ఐ సి నాయుడు, బి.రత్నం, జి. మంగశ్రీ,, .కే.సత్యనారాయణ. సహాయ కార్యదర్శులు గా ఏ. సింహాచలం, కే.కుమారి , ఎస్. రామప్పడు, సిహెచ్. పార్వతమ్మ,, పి.శంకర్రావు, వి.కృష్ణారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.నరేంద్ర కుమార్ నీ మహాసభ ఎన్నుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వి కృష్ణారావు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం, రాష్ట్ర టిడిపి జనసేన కూటమి ప్రభుత్వ విధానాల వల్ల అసంఘటితరంగ కార్మికులకు ఉపాధి రక్షణ లేకుండా పోయిందన్నారు. వి. ఎం. ఆర్. డి. ఎ, గార్డెన్ కార్మికులకు, ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్ కార్మికులకు, ఆర్టీసీ, మున్సిపల్, డి ఆర్ డి ఏ, ఎస్సీ బీసీ కార్పొరేషన్, గిరిజన కార్పొరేషన్, విద్యాసంస్థల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్న ప్రభుత్వం, కాంట్రాక్టర్లు కేవలం 6450 రూపాయల నుండి నుండి 12000 రూపాయలు మాత్రమే ఇస్తున్నాయని అన్నారు. వీరికి ఈఎస్ఐ, పిఎఫ్ వంటి కార్మిక చట్టాలు అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని చెబుతున్నప్పటికీ దానిని అమలు చేయడానికి ప్రభుత్వమే పూనుకోకపోవడం దుర్మార్గం అన్నారు. హైర్ అండ్ ఫైర్ విధానంతో కార్మికులను అక్రమంగా తొలగించి ఒక రూపాయి కూడా నష్ట పరిహారం ఇవ్వడం లేదన్నారు. షాపింగ్ మాల్స్, సెక్యూరిటీ కార్మికులకు అతి తక్కువ వేతనాలు ఇచ్చి 12 గంటల నుండి 16 గంటలు పని చేయించుకొనే పద్ధతిని ప్రభుత్వం అరికట్టాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఆటో, బిల్డింగు, ముఠా, తోపుడు బండ్లు కార్మికులకు ఈ ఎస్ ఐ, పి ఎఫ్ తో కూడిన సమగ్ర చట్టం చేయాలన్నారు. ఆటో, తోపుడుబళ్ళు కార్మికుల పై ఆర్. టి. వో, జీవీఎంసీ, పోలీస్ అధికారులు, రాజకీయ నాయకుల వేధింపులు, దాడులు, విపరీతంగా పెరిగాయన్నారు. బిల్డింగ్ కార్మికుల వెల్ఫేర్ బోర్డును ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించి వెల్ఫేర్ స్కీమ్స్ ను కార్మికులకి అమలు చేయాలని మహాసభ డిమాండ్ చేస్తుందన్నారు. విశాఖలో ఈనెల 21న యోగాడేకి ప్రధాన నరేంద్ర మోడీ గారు వస్తున్నారని జీవీఎంసీ జోన్ 3, జోన్ 4 అధికారులు చిరు వ్యాపారస్తులను ఇప్పటి నుండే తొలగించడానికి పూనుకోవడాన్ని మహాసభ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. 2004 చట్ట ప్రకారం చిరు వ్యాపారస్తులకి హాకర్ జోన్ ఏర్పాటు చేసి వాళ్ళ ఉపాధి రక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆశ, అంగనవాడి, మిడ్ డే మీల్, ఆర్ పి, విఓఏ వంటి స్కీం వర్కర్స్ ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుండా వారితో వెట్టి చాకిరి చేయించుకుంటుందని, అనేక యాప్ లను పెట్టి వారిపై పనిబారం పెంచిందన్నారు. ఇళ్లల్లో పనిచేసే కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వీరికి ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు ఇచ్చి రక్షణ కల్పించాలని కోరారు. వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో పనిచేసి రిటైర్ అయిన ఉద్యోగులకు కనీస పెన్షన్ 9000 రూపాయలు చెల్లించే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రాబోయే మూడేళ్ల కాలంలో అసంఘటితరంగ కార్మికులు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను ఐక్యం చేసి తమ హక్కులు సాధన కోసం ఉద్యమాలకు సిద్ధమయ్యేటట్టుగా విస్తృత క్యాంపెను చేయాలని మహాసభ ప్రతినిధులకు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో స్టీల్ ప్లాంట్ యాజమాన్యం అక్రమంగా తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, నాయకులు పై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని, స్టీల్ ప్లాంట్ కు సొంతగనులు కేటాయించి సెయిల్ లో విలీనం చేయాలని తీర్మానం చేసింది.

## కడప రిమ్స్ సూపర్ డెంట్ కు సన్మానం

**ఒంటిమిట్ట ,జన సముద్రం న్యూస్, మే 31:** పదవీ విరమణ చేస్తున్న కడప రిమ్స్ సూపండంట్ జి. వి. రమాదేవి ని శనివారం ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీమైనార్టీ నాయకుడు ఎస్. గఫార్ రహిమాన్ శాలువా పూలమాలతో సన్మానించారు ఈ సందర్భంగా గఫార్ మాట్లాడుతూఆమె ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఎస్ సి. సెల్ సభ్యులు బి. రవిశంకర్, యం. వెంకటయ్య, బి. గోవిందు యం. పెద్దసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంచుతున్న ప్రభుత్వ సిబ్బంది

**జనసముద్రంన్యూస్, మే 31, కారంపూడి, మాచర్ల నియోజకవర్గం, పల్నాడు జిల్లా** జులై ఒకటో తేదీ ఆదివారం రావడంతో మే 31తేదీ శనివారం నాడే అవ్వ, తాతలకు ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్లు అందజేశారు. శుక్రవారం నాడే బ్యాంకుల నుండి డబ్బులు డ్రా చేసి శనివారం ఉదయం 6 గంటలకే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది నిమగ్నమైపోయారు . వీరితోపాటు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ పాల్గొని పెన్షన్లు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు సెలవు వచ్చిన ప్రతిసారి ఈ విధంగా ముందుగానే పెన్షన్లు అందజేసి మాకు ఇబ్బంది కలిగించకుండా చేస్తున్న ఈ ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పెన్షన్ దారులు అన్నారు. కారంపూడి పట్టణంలో పెన్షన్ తీసుకున్న ప్రతి ఒక్కరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.





# మదనపల్లెలో కరోనా కేసు నమోదు

- కేరళకు ఉద్యోగం కోసం వెళ్లి కరోనా అంటించుకున్న వ్యక్తి
- మదనపల్లె జిల్లా బోధన ఆసుపత్రి లో అడ్మిట్ చేసుకోవాలని బాధితుడి సోదరి వేడుకోలు

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 31 మే 25:-** అన్నమయ్య జిల్లా లొ మొదటి కరోనా కేసు మదనపల్లెలో నమోదు అయింది. ఏపీ తో పాటు పొరుగు రాష్ట్రాలలో ఉన్న కరోన, ప్రస్తుతం మదనపల్లెకు ప్రాకింది. శనివారం మదనపల్లెలో బయటపడడంతో తీవ్రకలకలం రేపుతోంది. పట్టణానికి చెందిన చెందిన ఓ నిరుద్యోగ యువకుడు ఆరు నెలల క్రితం ఉద్యోగ వేటలో భాగంగా కేరళకు వెళ్ళాడు. అక్కడ పని చేస్తుండగా దగ్గు జ్వరంతో మంచం పట్టాడు. మదనపల్లెలో ఉండే తన సోదరికి ఫోన్ చేయగా ఆమె వెంటనే వెళ్లి తమ్మునికి కేరళలోని ఎర్నాకులం మెడికల్ సెంటర్లో వైద్య పరీక్షలు చేయించడంతో కోవిడ్ పాజిటివ్ రావడంతో కంగుతింది. వెంటనే చికిత్సలు చేయించి తమ్ముని్న కేరళ నుంచి మదనపల్లికి తీసుకొచ్చి హోమ్ క్వారెంటయిన్లో ఉంచింది. ఇంట్లో కుటుంబీకులకు కోవిడ్ పాజిటివ్ రాకకుండా తన తమ్ముణ్ణి మదనపల్లి జిల్లా ఆస్పత్రిలోని వార్డులో చేర్చుకుని వైద్య చికిత్సలు అందించాలని ఆ మహిళ ఉన్నతాధికారులను చేతులు జోడించి అభ్యర్థిస్తోంది. జిల్లా కలెక్టర్, డి ఎం అండ్ హెచ్ ఓ లు స్పందించాల్సి ఉంది.

# ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే ఊరుకోం డిఎస్పీ

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 31 మే 25:-** వ్యాపారులు, హొటళ్ల నిర్వాహకులు, ట్రాఫిక్ కు అంతరాయం కలిగించేలా వ్యవహరిస్తే ఊరుకోమని డిఎస్పి మహేంద్ర తెలిపారు. శనివారం పట్టణంలోని బెంగుళూరు బస్టాండ్, సిటిఎం రోడ్డులొ ట్రాఫిక్ పోలీసులతో కలిసి డిఎస్పీ ట్రాఫిక్ సమస్యపై పరిశీలించారు. దుకాణాలు, హొటళ్లు, తోపుడు బండ్ల వద్ద నిలిపిన వాహనాలను గుర్తించి, ట్రాఫిక్ కు అంతరాయం కలిగేలా వాహనాలు నిలిపితే సంబంధిత వ్యాపారస్తులపై చర్యలు తప్పవని డిఎస్పీ హెచ్చరించారు.




# ఏపీ ఆర్ డి సి ప్రిన్సిపల్ గా డాక్టర్ ఎస్. నయీం బాను బాధ్యతల స్వీకరణ .

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 31.** ఆంధ్రప్రదేశ్ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గా డాక్టర్ ఎస్ నయీం బాను ఏపీ ఆర్ ఇ ఐ సొసైటీ కార్యదర్శి ఉత్తర్వుల ప్రకారం 31/05/2025 నాడు బాధ్యతలను స్వీకరించారు. ఇదే కాలేజీలో ప్రిన్సిపల్ గా బాధ్యతలు నిర్వహించిన వైఎస్ఎస్ చౌదరి రిటైర్ అవ్వడం తోటి 18వ ప్రిన్సిపాల్ గా నయీం బాను బాధ్యతలను స్వీకరించారు. పొలిటికల్ సైన్స్ లెక్చరర్ గా డిగ్రీ కాలేజీకి 2013 లో ప్రమోషన్ ద్వారా రావడం జరిగింది. ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టిన నయీం బాను కాలేజీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియపరిచారు. ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన నియమాను కి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు అభినందనలు తెలియపరిచారు.



## ప్రజల మనస్సు గెలుచుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

- ఇరంగంపల్లి లో ఇళ్ల ముందు పారుతున్న మురుగు నీటి మడుగు పై ఎమ్మెల్యే సీరియస్.
- తక్షణం తొలగించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి





**కొత్త చెరువు,జన సముద్రం న్యూస్, మే 31:-** ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్థానికంగా ప్రజల సమస్యలపై తక్షణం స్పందించి ప్రజల మనస్సు గెలుచుకున్నారు.పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్త చెరువు మండలం ఇరగం పల్లి లో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానికంగా ఇళ్ల ముందు మురుగు నీరు నిలిచి దోమలు ఈగలు వాలి రోగాలు వస్తున్నాయని ప్రజలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.తక్షణం స్పందించిన ఎమ్మెల్యే వెంటనే జేసిబిని పిలిపించి మురుగు నీటిని తొలగించాలని స్థానిక ఎంపీడీఓ నటరాజ్ , గ్రామ కార్యదర్శి ని ఆదేశించారు. అప్పటికప్పుడే జేసిబి ద్వారా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దగ్గర ఉండి మురుగు నీటి మడుగును తీయించారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పని తీరుపై ఇరగం పల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# నేడే మాచర్లలో తెలుగు సినిమా పాటల పోటీలు .

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 31.**
గాన గంధర్వుడు డాక్టర్ ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం 79వ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపంలో జూన్ 1వ తేదీ ఆదివారం సాయంత్రం 7 గంటలకు డాక్టర్ ఎస్.పి బాలసుబ్రమణ్యం కళాపరిషత్ మాచర్ల వారి ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి సినిమా పాటల పోటీలను నిర్వహిస్తున్నట్లు పరిషత్ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 1వ తేదీన ఉదయం 9 గంటలకు ఎంపిక జరుగుతుందని, ఈ ఎంపికలో 25 మంది గాయనీ గాయకులను ముగ్గురు న్యాయ నిర్ణేతలు ఎంపిక చేస్తారని, ఎంపికైన గాయనీ గాయకులతో అదే రోజు సాయంత్రం ఏడు గంటలకు పోటీలు



ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్యఅతిథిగా రానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 10,000 రూపాయలు, రెండవ బహుమతి రూ.7,000లు, మూడవ బహుమతి రూ.5,000లు, నాలుగవ బహుమతి రూ.4,000లు, 5వ బహుమతి రూ.3,000 రూపాయల నగదు బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎంపికైన మరో 20 మంది గాయనీ గాయకులకు ఒక్కొక్కరికి 1000 రూపాయల చొప్పున కన్సోలేషన్ బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా లక్కీ డ్రా ద్వారా పదిమంది మహిళలకు వెయ్యి రూపాయలు ఖరీదు చేసే పది చీరలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాభిమానులు, కళాపోషకులు సంగీత ప్రియులు ఎస్పీ బాలసుబ్రమణ్యం అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కళా పరిషత్ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామ మూర్తి కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మాగులూరి రాంబాబు, కోశాధికారి పఠాన్ జాన్ ఖాన్, ఉపాధ్యక్షులు బాహాటం శేషగిరి రాజు,సహాయ కార్యదర్శి పులుసు శ్రీనివాసరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓరుగంటి చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు. పూర్తి వివరాలకు 9505453457, 9573786029, 9866537346 నంబర్లను సంప్రదించాలన్నారు.

# వంగిమళ్ళ లో 3వ రోజుకు చేరుకున్న యల్లమ్మ తల్లి జాతర ఉత్సవాలు

- **అమ్మవారికి జొన్నలు, చీర, పాలు, ఆడబిడ్డ సాంగెం సమర్పణ**



**వీరబల్లి జనసముద్రం న్యూస్ మే 31**
వీరబల్లి మండలం వంగిమళ్ళ పెద్దూరు లో శ్రీ యల్లమ్మ తల్లి జాతర ఉత్సవాలు శనివారం 3వ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అమ్మవారికి లక్ష్మీనగర్ కు చెందిన అనిపిరెడ్డి కుటుంబం వారు జొన్నల సాంగెం, కావలిగడ్డ కు చెందిన యాదవుల కుటుంబం వారు పాలు సాంగెం, నల్లపర్వతయ్యగారిపల్లె కు చెందిన పెద్దిరెడ్డిగారి కుటుంబం వారు చీర సాంగెం, నాగిరెడ్డిగారిపల్లె కు చెందిన నాగిరెడ్డిగారి కుటుంబం వారు అమ్మవారికి ఆడబిడ్డ సాంగెం (వడిబ్యాళ్ళ) ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించి పూజలు చేశారు. అమ్మవారికి సిద్దుల బోనం పట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం నిండు జాతర ప్రారంభమైంది. భక్తులు చేపట్టిన ఊరేగింపులో పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. జాతర కు వచ్చే భక్తుల కోసం దాతలు అన్నదానం ఏర్పాటు చేశారు.

# గంగపుత్రులు.



**అమరావతి జన సముద్రం న్యూస్ మే 31**
కాలాలు మారిపోయినా తరతరాలుగా నీటిలోపల బతికే చేపలపై జీవనాధారం సాగిస్తూ బ్రతుకుతున్న గంగపుత్రుల చిరునవ్వు వెనుక బాధలు గమనించారా..! సముదప్రు నీటిలో ఉప్పెనలా పోంగిన అలలను దాటుకుంటూ పడువ పై బ్రతుకుబండి సాగిస్తూ మదివిప్పి చెప్పలేని మౌన ఘోషను భరిస్తూ... గంగపుత్రుల చిరునవ్వు వెనుక బాధలు గమనించారా..! సముద్రంలో రోజుల తరబడి పడవలో వేచిచూస్తు వలల్లో చేపలను చూడగానేఅన్ని రోజులు కుటుంబ సభ్యులకు దూరమున్న విషయం మరచిపోయిన గంగపుత్రుల చిరునవ్వు వెనుక బాధలు గమనించారా..! కడలిఆటుపోటలను తట్టుకుంటూ ఆకలి కేకలను కడుపులో దాచుకొని చేపాలను పట్టుకున్న కూడ దళారులు చెప్పిన రేటుకే అమ్ముకొంటున్న... గంగపుత్రుల చిరునవ్వు వెనుక బాధలు గమనించారా..! గంగపుత్రుల కుటుంబాలు అన్ని సంతోషంగా ఉండాలని వారికి మంచి రోజులు రావాలని కోరుకుంటూ...?మంజుల పత్తిపాటి (కవయిత్రి). ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డ్కెరెక్టర్.

# జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం యందు వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవముల ప్రారంభం..

**జన సముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మే.31.**
గుడివాడ పట్టణం పాటి మీద జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం యందు వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవముల ది. 06.06.25 నుండి ది. 11.06.25 వరకు అత్యంత వైభవంగా నిర్వహించు సందర్భంగా ఈ రోజు అనగా శనివారం ఉదయం 8:34 నిమిషం లకు పందిరి రాట కార్యక్రమమును ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీ కందుల వేణుగోపాలరావు



ఆధ్వర్యంలో అర్చక స్వామి శ్రీ వేదాంతం అపాచార్యులు చే వేదమంత్రోచ్ఛరణతో పూజా కార్యక్రమంలూ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కార్య నిర్వహణ అధికారి కందుల వేణుగోపాలరావు మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి యొక్క వార్షిక బ్రహ్మోత్సవములు అత్యంత వైభవముగా నిర్వహించబడునని ఈ కార్యక్రమమునకు గుడివాడ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు మరియు భక్తులు విరివిగా పాల్గొని శ్రీ స్వామివారి యొక్క కృపాకటాక్షములను పొందగలరని మనవి చేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ లింగం శివ రామ్ ప్రసాద్ (చిట్టిబాబు) మరియు అమ్మ కన్స్ట్రక్షన్స్ అధినేత మాటూరు రంగనాథ్ వార్డ్ ప్రజలు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఎస్ ఐ పురుషోత్తం నాయక్ బౌతికకాయానికి నివాళులు అర్పించిన రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి జనసముద్రం న్యూస్ మే 31**
రాయచోటి పట్టణం సరస్వతి నగర్ గాలివీడు రోడ్ అన్నమయ్య జిల్లా కడప టౌన్ లో విధులు నిర్వర్తిస్తున్న ఏ ఎస్ఐ పురుషోత్తం నాయక్ ఆకస్మిక మరణం చాలా బాధాకరం, రాయచోటిలో తన ఇంటి దగ్గర ఉంచిన పురుషోత్తం నాయక్ భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పురుషోత్తం నాయక్ మృతి పోలీసు శాఖకు మరియు ప్రజలకు తీరని లోటన్నారు. వృత్తి రీత్యా అంకితభావంతో నిరంతరం నిమగ్నమై ఉన్న పురుషోత్తం నాయక్ మరణం బాధాకరమన్నారు.మృతుని కుమారుడు, ఎక్సైజ్ శాఖ డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న బుక్కే విశ్వక్సేన్ గారిని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రజలకు సేవ చేసే భాగ్యం ప్రభుత్వ ఉద్యోగికికే మాత్రమే ఉంటుంది

- **మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

**ఓడి చెరువు,జన సముద్రం న్యూస్,మే 31:-**
ప్రజలకు సేవ చేసే భాగ్యం ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి మాత్రమే ఉందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.ఓడి చెరువు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్ పదవి విరమణ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్



రెడ్డి మాట్లాడుతూ,ప్రతి ఉద్యోగి ప్రజలకు మంచి సేవలు అందించినప్పుడు తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు.ఏ ఉద్యోగి అయినా జీవితంలో పదవి విరమణ తప్పనిసరి అన్నారు.రాబర్ట్ విల్సన్ ఎంతో మంచి అధికారిగా ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు. ఆయన వారి కుటుంబం ఎల్లప్పుడూ ఆయురు ఆరోగ్యాలతో ఉండాలని భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ అనంత ఆచారి, రంగనాయకులు, మండల టీడీపీ కన్వీనర్ జయచంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, తుమ్మల మహబూబ్ బాషా,బొడ్డు జయాన్న, అంజినప్ప, పీట్ల సుధాకర్,మల్లపల్లి ఓబుల్ రెడ్డి, నిజాం, సోము, లక్ష్మీనారాయణ రెడ్డి, జౌళి బాబా, రామానాయుడు,రాజారెడ్డి , ఆరిఫ్,కంచి సురేష్ ,కొత్త సుధాకర్ రెడ్డి,గంటా శ్రీనివాస్, మండల ఎంపీడీఓ, కార్యాలయ సిబ్బంది, రెవిన్యూ అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, టీడీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నవాజ్ భౌతిక కాయానికి నివాళు లర్పించిన టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి



**రాయచోటి, జనసముద్రం న్యూస్ మే 31:**
రాయచోటి పట్టణానికి చెందిన నవాజ్ శుక్రవారం మధ్యాహ్నం కారు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. దీంతో శనివారం టిడిపి నాయకులు మౌర్య రెడ్డి నవాజ్ భౌతిక కాయానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మౌర్య రెడ్డి నవాజ్ కుటుంబ సభ్యులను ఓదారుస్తూ వారికి అండగా మేము ఉంటామని భరోసా నిచ్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పుల్లల చెరువులో రామదండు గ్రామోత్సవం.

**పుల్లల చెరువు, మే 31. జనసముద్రం న్యూస్.**



మండల కేంద్రమైన పుల్లల చెరువు లో శ్రీరామచంద్ర స్వామి పీఠాలను ఊరేగించి భక్తి శ్రద్ధలతో శనివారం గ్రామోత్సవం నిర్వహించారు.60 ఏళ్లకు ఒకసారి గ్రామాలకు వచ్చే రామదండు గురువారం పుల్లల చెరువు గ్రామానికి తీసుకొచ్చారు.రామదండు కు పుల్లల చెరువు లో అన్నదానం నిర్వహించారు.శుక్రవారం కమ్మవారిపల్లెలో,శనివారం గ్రామంలో శ్రీరామ పీఠాలను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.శ్రీరామచంద్రస్వామి ని భక్తి శ్రద్ధలతో పూజించారు. శ్రీరాముని భక్తి పాటలు,భజన చేసుకుంటూ రామదండు తెల్లగట్ల గ్రామంచేరి శ్రీరామ పీఠాలను రామాలయానికి చేర్చి గ్రామస్థులకు అప్పగించారు. గ్రామోత్సవంలో జైశ్రీరాం నినాదాలు మిన్నుముట్టాయి. గ్రామోత్సవం లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చెన్నకేశవ కాలనీలోని 5వ వార్డులో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆలేటి వాసు



**జనసముద్రం న్యూస్, మే 31, మాచర్ల**
కూటమి ప్రభుత్వం ఒకరోజు ముందుగానే శనివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా గుంటూరు రోడ్ లో ఉన్న చెన్నకేశవ కాలనీలోని ఐదో వార్డులో పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితో కలిసి ఐదవ వార్డు టిడిపి సీనియర్ నాయకులు ఆలేటి వాసు పాల్గొని పింఛనుదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు అందజేశారు.

# అందరిప్రియనేస్తం టీ”(తేనీరు).



**ముక్కా వారి పల్లె మీ సాక్షి న్యూస్ మే 31**
ప్రాంతాలకు అతీతంగా... కొత్తవారిని పరిచయం చేసే మన ఆప్తమిత్రుడు టీ..! మస్తిష్కంలోని సమస్యలతో సతమతమౌతుంటే అమ్మ చేతి స్పర్శలా మనసుకు ఉపశమనం కల్పించే మన ఆప్తమిత్రుడు టీ ..! ప్రతి విద్యార్థి కనురెప్పలపై దాడిచేస్తున్న నిద్దురను తరిమేస్తూ చదువుల్లో సహకరించు మన నేస్తం టీ ..! దేశ సరిహద్దుల్లో మంచుకొండల్లో పహారా కాస్తున్న సైనికులకు ఆపద్బాంధవుడులా నేనున్నా నంటూ వెచ్చగా గొంతులోకిజారిపోతూ... నూతనోత్తేజం అందించు మన ఆప్తమిత్రుడు టీ ..! అమీరు గరీబు అనే తారతమ్యం లేక అందరినీ ఉషోదయ వేళ పలుకరిస్తూ .. జోష్ నింపే మన అమృత నేస్తం టీ ..! పున్నమి వెన్నెల రేయిలో సన్నగా వీచే చల్లగాలిలో మదిలో మరుగున పడిన జ్ఞాపకాల మమతలను గుర్తుకు తెచ్చే మన ఆప్తమిత్రుడు టీ ..! మనం ముద్దుగా పిలుచుకునే”టీ”(తేనీరు).. మనందరికీప్రియనేస్తం.మీకు ప్రశాంతమైన మరియు రుచికరమైన అంతర్జాతీయ టీ పరిచయం పరిచయం రచన పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి చైర్మన్జి జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం

# ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్

**జనసముద్రంన్యూస్, మే 31, మాచర్ల**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లో శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు పాల్గొని ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పింఛనుదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.





# ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న చిన్న వెంకట్రామిరెడ్డి

**జనసముద్రంన్యూస్,మే 31, మాచర్ల**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మాచర్ల పట్టణంలో లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో టీడీపీ నాయకులు మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి పాల్గొని పింఛన్లు అందజేయటం జరిగింది.





ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 1న ఆదివారం రావడం వల్ల మే 31 శనివారం రోజే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# పట్లవీడు లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, మే 31, వెల్దుర్తి మండలం**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకి పింఛన్ల పంపిణీని జూన్ ఫస్ట్ తారీకు ఆదివారం రావడం వల్ల ఒకరోజు ముందుగా అనగా మే 31వ తారీఖున పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బత్తుల ఏడుకొండలు (బీసీ కొండలు), బీరవల్లి అక్కిరెడ్డి, బోయన చిన్న లింగయ్య, గంగన్న బోయిన వెంకటేశ్వర్లు, షేక్ మహబూబ్ భాషా, షేక్ మహమ్మద్ అలీ మరియు పింఛనుదారులు పాల్గొన్నారు.





# వాకింగ్ ట్రాక్ పనులను ప్రారంభించిన ప్రణవ్

- హుజురాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం.
- ఏళ్ళుగా పరిష్కారం కానీ పనులకు మోక్షం.
- సంతోషం వ్యక్తం చేసిన వాకర్స్.
- ఓట్ల రాజకీయం కోసం దళితులను వాడుకున్నారు.
- దళిత బంధు నిధులను అడ్డుకున్నది కౌశిక్ రెడ్డే.

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే 31 హుజురాబాద్**

హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని పదవి ఉన్నా లేకపోయినా రాజకీయాల కంటే హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికే విలువ ఇస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని హై స్కూల్ మైదానంలో వాకింగ్ చేసే వాకర్స్ కి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు పది లక్షల విలువ చేసే వాకింగ్ ట్రాక్ ,గేట్ పనులను ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి



వచ్చిన తర్వాత ఏళ్ళుగా ఎదురుచూస్తున్న పనులకు మోక్షం లభిస్తుందని,కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మరోసారి రుజువు అయిందని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి,జిల్లాకు సంబంధించిన మంత్రుల సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని,10నెలల క్రితం ఇక్కడికి వచ్చినప్పుడు ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు ప్రారంభించామని,రాజకీయాలకు అతీతంగా హుజురాబాద్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

### దళిత ద్రోహి కౌశిక్ రెడ్డి..ప్రణవ్

దళిత బంధు విషయంలో మొసలి కన్నీరు కారుస్తున్న కౌశిక్ రెడ్డి దళిత ద్రోహి అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు.గతంలో చెప్పినట్టుగా చంపినోడే సంతాపం తెలిపినట్టు దళిత బంధు నిధులను అడ్డుకున్నది కౌశిక్ రెడ్డే అని,ఓట్ల కోసం తప్ప దళితుల అభ్యున్నతికి ఏ రోజు పాటు పడలేదని అన్నారు.కౌశిక్ రెడ్డి విషయంలో ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారని తను సోషల్ మీడియాలో రీల్స్ చేసుకునే ఎమ్మెల్యే తప్ప ప్రజలు కష్టాలు తీర్చే ఎమ్మెల్యే కాదని అన్నారు.దళితుల పట్ల నిజమైన ప్రేమ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని అన్నారు.దళిత బంధు పథకం విషయంలో లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిధుల ప్రక్రియ ప్రారంభం ఆయిందని,ఎలాంటి కమీషన్ లకు తావు లేకుండా పకడ్బందీగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం అందజేస్తామని అన్నారు.

### అభివృద్ధి పథకాలే మాకు శ్రీరామ రక్ష..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు లాంటి ప్రభుత్వ పథకాలే మాకు రక్షగా ఉంటాయని ప్రణవ్ అన్నారు.చిల్లర ఆరోపణలు చేసే ముందు నియోజక వర్గంలో ఒక్క ఇల్లు అయినా పేదలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ప్రభుత్వం ప్రవేశ పెట్టే పథకాలు ప్రజలకు అందేలాగ నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాకింగ్ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, వాకర్స్, వ్యవసాయ మార్కెట్ చైర్మెన్,హనుమాన్ దేవాలయ చైర్మెన్, కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు,పార్టీ సీనియర్ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్ అధ్యక్షులు, మైనారిటీ, సేవాదళ్ సెల్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హుజురాబాద్ మినీ స్టేడియం పై 18 నెలలుగా నిరంతర పోరాటం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిదే

- హుజురాబాద్‌కు స్టేడియం కావాలొ మాటలతో కాదు, పనులతో న్యాయం చేయండి

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే 31// హుజురాబాద్**

హుజురాబాద్: హుజురాబాద్ ప్రజలు దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న మినీ స్టేడియం నిర్మాణం మరోసారి ప్రశ్నార్థకంగా మారింది. గతంలో ఎమ్మెల్సీగా ఉన్న శ్రీ పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ప్రభుత్వ హై స్కూల్ మైదానాన్ని మినీ స్టేడియంగా అభివృద్ధి చేయాలనే కలను సాకారం చేసేందుకు ముందుకొచ్చారు. 2023 సెప్టెంబరు 13న, రూ.10 కోట్ల వ్యయంతో నిర్మాణానికి శంకుస్థాపన చేసి, భూమిపూజ చేశారు.

### బీఆర్ఎస్ హయాంలో వేగంగా సాగిన పనులు ౹ కాంగ్రెస్ పాలనలో బాకీగా మిగిలిన ప్రాజెక్ట్

బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కేవలం మూడు నెలల్లోనే 20% పనులు పూర్తయ్యాయి. కానీ ప్రభుత్వం మారిన తర్వాత, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై పూర్తిగా విస్మరణ చూపించిందని ప్రజలు తీవ్రంగా



ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 18 నెలలుగా పనులు పూర్తి స్థాయిలో నిలిచిపోయాయి. ఒక్క అడుగు ముందుకు పడకపోవడం హుజురాబాద్ యువత భవిష్యత్తును దెబ్బతీసేలా ఉంది.

### ప్రతిపక్ష ఎమ్మెల్యేగా కూడా కౌశిక్ రెడ్డి గారు ఉద్యమమే ఆయుధంగా

ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు, అసెంబ్లీలో ఎన్నోసార్లు ఈ అంశాన్ని ప్రస్తావించారు. సంబంధిత శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి వినతులు సమర్పించారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుపై ఆసక్తి చూపించకపోవడం



హృదయవిదారకంగా ఉంది.

### ఇది కేవలం అభివృద్ధి పనిలా కాదు ఇది హుజురాబాద్ యువత ఆశల వేదిక! ప్రజలు అంటున్నారు:

“మా పిల్లల భవిష్యత్తు కోసం మైదానం కావాలి రాజకీయాల కష్టం వద్దు.” ఒక్క హుజురాబాద్ కాదు, రాష్ట్రంలోని ప్రతి చిన్న పట్టణానికి మినీ స్టేడియాలు అవసరం. యువతను మాదకద్రవ్యాల వలయం నుంచి దూరం ఉంచేందుకు, క్రీడలను ప్రోత్సహించేందుకు ఇది అవసరమైన మౌలిక సదుపాయం.

### ప్రజల డిమాండ్ స్పష్టంగా ఉంది ౹ మినీ స్టేడియం పనులు వెంటనే పునఃప్రారంభించాలి!

ప్రాజెక్ట్‌ను వెంటనే పునఃప్రారంభించి, హుజురాబాద్ యువత కలలను సాకారం చేసే బాధ్యత ఈ ప్రభుత్వానిదే. ప్రజల శబ్దాన్ని ప్రభుత్వం వినాల్సిన సమయం వచ్చేసింది

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.31) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండలం గుర్రాల దండి గ్రామ వాస్తవ్యులు సూర్య (వంగూరి) పుష్పలత – శంకర్ దంపతుల కుమారుడు అరుణ్ కుమార్ – జాగ్రీత ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,బీబీనగర్ మండల మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.బ్రాహ్మణపల్లి గ్రామ వాస్తవ్యులు కొలను పుష్పమ్మ – లక్ష్మారెడ్డి దంపతుల కుమారుడు భాస్కర్ రెడ్డి – అనూష ల



వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.ఈ వేడుకలో బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,బ్రాహ్మణపల్లి మాజీ ఎంపీటీసీ గూడూరు మహిపాల్ రెడ్డి,చిన్న రావులపల్లి మాజీ ఎంపీటీసీ గోరుకంటి బాలచందర్, కురుమ సంఘం నాయకులు సోమ రమేష్,గుదె శ్రీశైలం,నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి,తోపెల్లి లింగారెడ్డి,కొలను ఆనంద రెడ్డి,కందాడి శ్రీనివాస్ రెడ్డి,తోరపునూరి బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిని కాపాడుకుందాం.

- టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుండారపు చక్రపాణి.

**జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట: మే 31 :**

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండారపు చక్రపాణి, గుర్రాల రాజావేణు పిలుపునిచ్చారు. శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు లక్షెట్టిపేట మండలంలోని పలు గ్రామాలలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు , ఆటస్థలం ఉన్నాయన్నారు. తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తెలిపారు. ఈ ప్రచార జాతలో జిల్లా అధ్యక్షులు జి




చక్రపాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజావేణు, జిల్లా ఉపాధ్యక్షులు వి కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శులు కే చంద్రమౌళి, జి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాముడి కృపతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి.

- మళ్ళీ వచ్చేది మన బీఆర్ఎస్ ప్రభుత్వమే పైలెట్ రోహిత్ రెడ్డి
- ఎన్ఆర్ఐలతో కలిసి టెక్సాస్ లోనీ ప్రముఖ ఆలయం కార్యసిద్ధి హనుమాన్ దేవాలయాన్ని సందర్శించిన పైలెట్



**జనసముద్రం ప్రతినిధి తాండూరు (జూన్1)**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం మరియు బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకుని, బీఆర్ఎస్ యూఎస్ఏ విభాగం ఆధ్వర్యంలో డల్లాస్ నగరంలో జరగనున్న సభలో పాల్గొనేందుకు అమెరికాలో పర్యటిస్తున్న పైలెట్ రోహిత్ రెడ్డి ఈరోజు టెక్సాస్ రాష్ట్రంలోని కార్యసిద్ధి హనుమాన్ దేవాలయాన్ని స్థానిక ఎన్నారైలు మరియు మాజీ కార్పొరేషన్ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మరియు పైలెట్ రోహిత్ రెడ్డి వారి బావ నవీన్ రెడ్డితో కలిసి సందర్శించారు.పూజల అనంతరం స్థానికులు వారిని ఘనంగా సన్మానించారు.శ్రీరాముని కృపతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని,మళ్లీ వచ్చేది మన బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు.

# బిఎస్ఎన్ఎల్ కన్స్యూమర్ అవగాహన సదస్సు

- ముఖ్యఅతిథిగా ఏజీఎం ఎం.గురవయ్య



**సూర్యాపేట జిల్లా (మే.31) జనసముద్రం న్యూస్**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో బిఎస్ఎన్ఎల్ ఎక్స్ఛేంజ్ లో వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సు కార్యక్రమానికి ఏజీఎం ఎం.గురవయ్య హాజరై వినియోగదారులకు మరియు బిఎస్ఎన్ఎల్ సిబ్బందికి మొబైల్ సొల్యూషన్ ప్రాజెక్టు,భారత్ నెట్ మరియు ఎంటర్ప్రైజెస్ బిజినెస్ మొబైల్ సిగ్నల్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏం సైదులు ఎస్ డి ఇ,సూర్యాపేట,వి.ప్రేమ్లత ఎస్ డి ఇ సూర్యాపేట,జి నాగేశ్వరరావు జెపిఓ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (జూన్1)**

ఈరోజు శంకర్పల్లిలో పెద్దముల్ మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన అభిషేక్ రెడ్డి (పోలీస్ కానిస్టేబుల్ )నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు తన అభినందనలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి ఇట్టి శుభకార్యంలో భాగంగా నాగులపల్లి శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,చందు ముదిరాజ్,బెన్నూర్ మాజీ సర్పంచ్ పటేల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చందుపట్ల రియల్ ఎస్టేట్ ఆఫీస్ ను ప్రారంభించిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి




**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.31) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ ఎఫ్ సి నగర్ లో చందుపట్ల రియల్ స్టేట్ ఆఫీస్ ను ప్రారంభించిన మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.ఈ సందర్భంగా మాజీ మంత్రి నూతనంగా రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని ప్రారంభించిన చందుపట్ల ధర్మారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం రిబ్బన్ కట్ చేసి పూజలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్,ఘట్కేసర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమేష్,బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మైపాల్ రెడ్డి,చందుపట్ల వెంకటరెడ్డి,బండారి ఆంజనేయులు గౌడ్,వరికుప్పల లింగస్వామి,పిట్ల శ్రీశైలం,మంకం రవి మాజీ ఎంపిటిసి,పోచారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యా నాయక్,బద్దం జగన్మోహన్ రెడ్డి,నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్,చిలుకూరి మంకయ్య,మిత్రులు శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ కంఠమహేశ్వర స్వామి,వనం ఎల్లమ్మ,వనం మైసమ్మ దేవతల మూడోవ వార్షికోత్సవం



- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.31) జనసముద్రం న్యూస్**

పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో శ్రీ సూరమంభ సామెత శ్రీ కంఠ మహేశ్వర స్వామి,వనం ఎల్లమ్మ,వనం మైసమ్మ దేవతల సమేత మూడోవ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మాజీ అధ్యక్షులు యంజాల శంకర్ గౌడ్,పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్,మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి,నాయకులు బద్దం జగన్మోహన్ రెడ్డి,బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి,బోయపల్లి సత్తిరెడ్డి,నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్,బాలగోని చిన్న నరసింహ గౌడ్,గౌడ సంఘం నాయకులు,భక్తులు,కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు



- అతిథి డెవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే 31 వీణవంక**



అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అతిథి డెవలపర్స్ అధినేత కాంగ్రెస్ పార్టీ యువనేత కొమ్మిడి రాకేష్ రెడ్డి అన్నారు.వీణవంక మండలంలోని ఎల్బాక గ్రామానికి చెందిన నల్లగొండ భాగ్యమ్మ, పిల్లి పద్మ మరియు నర్సింగాపూర్ గ్రామానికి చెందిన దర్శనాల హేమత్, ఉండాడి పోచమ్మ వీరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా శనివారం రోజున భూమి పూజ చేశారు.విడుదలవారీగా ఇందిరమ్మ ఇల్లు అర్హులకు అందుతాయని, ఎవరు అధైర్యపడొద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కొండల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి, సతీష్ గౌడ్, వీణవంక యూత్ ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, ఎల్బాక గ్రామ శాఖ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దోమల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 1**

కూకట్పల్లి నియోజకవర్గం లో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో దోమల నిర్మలకు చర్యలు ప్రారంభం, వర్షాకాలం సమీపిస్తున%శీ%దున జిహెచ్ఎంసి ఎంటమాలజీ డిపార్ట్మెటు ఆధ్వర్యంలో ఫతేనగర్ డివిజన్ మొత్తం కాలనీలో బస్తీలలో వర్షపు నీరు ఎక్కడెక్కడ చేరునదో అక్కడ రసమ రసాయనాలు పిచికారి చేసి దోమలు వృద్ధి కాకుండా చర్యలు తీసుకునే విధంగా శనివారం నాడు ప్రత్యేక కార్యక్రమాన్ని ఫతే నగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ సమక్షంలో ప్రారంభించబడింది ఈ కార్యక్రమంలో ఇంటమాలజీ ఏఈ సోనీ కారు మరియు ఎస్ఎఫ్ఐ యాదిలాల్ మరియు సిబ్బంది పాల్గొన్న కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ రోజు, మనందరినీ ప్రభావితం చేసే కీలకమైన సమస్యను చర్చించడానికి మేము సేకరిస్తున్నాము: దోమల ద్వారా సంక్రమించే



వ్యాధులు. దోమలు చిన్నవి కావచ్చు, కానీ అవి మన ఆరోగ్యం మరియు శ్రేయస్సుపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి. మనకు తెలిసినట్లుగా, దోమలు మలేరియా, డెంగ్యూ జ్వరం, చికున్‌గున్యా మరియు జికా వైరస్ వంటి వ్యాధులను ప్రసారం చేయగలవు. ఈ వ్యాధులు తీవ్రమైన అనారోగ్యం, ఆసుపత్రిలో చేరడం మరియు మరణానికి కూడా కారణమవుతాయి. కాబట్టి, దోమల ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించడానికి మన అందరి కృషి అవసరం 1.సంతానోత్పత్తి స్థలాలను తొలగించండి: దోమలకు సంతానోత్పత్తికి నిలబడి నీరు అవసరం. ఫ్లవర్‌పాట్‌లు, బకెట్లు మరియు అడ్డుపడే కాలువలు వంటి మా ఇళ్ల చుట్టూ నిలబడి ఉన్న నీటి వనరులను తొలగిద్దాం. 2. రక్షణ చర్యలను ఉపయోగించండి: పొడవైన చేతుల చొక్కాలు, పొడవైన ప్యాంటు ధరించండి మరియు ఆరుబయట ఉన్నప్పుడు దోమల వికర్షకాలను ఉపయోగించండి. 3.స్క్రీన్‌లను ఇన్‌స్టాల్ చేయండి: దోమలు మా ఇళ్లలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి విండోస్ మరియు తలుపులపై స్క్రీన్‌లను ఇన్‌స్టాల్ చేయండి. 4. సమాచారం ఇవ్వండి: స్థానిక దోమల ద్వారా సంక్రమించే వ్యాధి వ్యాప్తిపై తాజాగా ఉండి, అవసరమైన జాగ్రత్తలు తీసుకుందాం. కలిసి పనిచేయడం ద్వారా, మేము దోమల జనాభాను తగ్గించవచ్చు మరియు వ్యాధుల వ్యాప్తిని నిరోధించవచ్చు. ప్రతిఒక్కరికీ ఆరోగ్యకరమైన, సురక్షితమైన సంఘాన్ని రూపొందించడానికి ఈ రోజు చర్యలు తీసుకుందాం.

# “బస్వాపురం ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన అందరికి పరిహారం విడుదల చేయాలి”

- ఫేస్ 16 లో భాగంగా ప్రతీఒక్కరికి పరిహారం అందిస్తాం - ఆర్డీఓ హామీ
- పరిహారం విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు : బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

బస్వాపురం ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన బీ ఎన్ తిమ్మాపురం మరియు ఇతర గ్రామాల ప్రజలందరికీ అందరికి పరిహారం విడుదల చేయాలని కోరుతూ భువనగిరి ఆర్డీఓ



వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ బీ ఎన్ తిమ్మాపురలో ప్రాజెక్టు16వ ప్యాకేజీ లో భాగంగా ముంపుకు గురౌతున్న నివాసాలు, స్థలాలకు మరియు భూములకు సంభందించిన పరిహారం సుమారు నూట తొమ్మిది కోట్ల రూపాయలు రావాల్సిఉన్నదని దానిలో భాగంగా ముప్పై కోట్ల రూపాయలు ఐదు రోజుల క్రితం విడుదల అయ్యాయని ఇందుకోసం కృషి చేసిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అయితే విడుదలైన డబ్బులో కొందరికే మాత్రమే అకౌంట్లలో డబ్బులు జమ అయ్యాయని , అక్కడ ఇండ్లు కోల్పోయిన దళితులకు డబ్బులు జమకాలేదని ఆవేదనతో గ్రామ దళితులంతా ఆర్డీఓ కార్యాలయానికి రావడం జరిగిందని అన్నారు. వినతిపత్రం స్వీకరించిన ఆర్డీఓ సానుకూలంగా స్పందించి ఈ పది మందితో పాటుగా మరో పదిహేను మందికి కూడా పరిహారం అందజేస్తామని ఎలాంటి అపోహలను నమ్మొద్దని ఇందుకు సంబంధించిన ప్రాసెస్ జరుగుతున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య , సామాజిక ప్రజా సంఘాల నాయకులు ఇటుకల దేవేందర్, సురుపంగ శివలింగం,దుబ్బ రామకృష్ణ గ్రామస్తులు బిచ్చల మైసయ్య, నాగారం ఉపేందర్,బిచ్చల మహేష్, నాగారం పరమేష్, బిచ్చల మహేష్ మరియు యువకులు ,మహిళలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పై పోరాడుదాం

- జూన్ లో జరిగే ఐఎఫ్ డబ్ల్యు జే జాతీయ మహాసభను జయప్రదం చేద్దాం
- టి జె యు రాష్ట్ర కార్యదర్శి దశరథ

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.31)**
**జనసముద్రం న్యూస్ భువనగిరి:-**

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టు సమస్యలను పోరాడి సాధిద్దామని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి దశరథ అన్నారు. శనివారం రోజున ఎస్వి కాన్ఫరెన్స్ హాల్లో



తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి దశరథ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని,సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల స్థలాల సమస్యలు,కార్పొరేట్ హాస్పిటల్ లో హెల్త్ కార్డులు చెల్లకపోవడం, జర్నలిస్టులపై దాడులు పెరగడం, అర్హులైన అందరికీ అందరికీ అక్రిడేషన్ కార్డులు కల్పించాలని, 50 సంవత్సరాలు పైబడిన జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, ప్రతి జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. జూన్ నెలలో హైదరాబాదులో జరిగే ఐ ఎఫ్ డబ్ల్యు జె జాతీయ సమావేశాల్లో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని కోరారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులకు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుక్క అశోక్,జిల్లా ఉపాధ్యక్షులు రషీద్,జిల్లా కోశాధికారి భైరపాక సీరిల్,జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు గడ్డం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు పత్రాలతో ప్లాట్ అమ్మిన రియల్ ఎస్టేట్ వ్యాపారి

- ఇదేంటని అడిగితే కూలం పేరుతో తిట్టి,బెదిరించిన ఎస్టేట్ వ్యాపారి
- రియల్ ఎస్టేట్ వ్యాపారి శివారెడ్డి పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.31)**
**జనసముద్రం న్యూస్**

పోచారం మున్సిపాలిటీ నారపల్లి రియల్ ఎస్టేట్ వ్యాపారి శివారెడ్డి తప్పుడు పత్రాలతో ప్లాట్ అమ్మకం.పశువుల మొగులయ్య పరకాల మండలం,హన్మకొండ జిల్లా ఇదేంటని అడిగితే కులం పేరుతో తిట్టి,బెదిరించిన రియల్ వ్యాపారి శివారెడ్డిపై ఎస్సీ,ఎస్టీ కేసు,తప్పుడు పత్రాలతో ప్లాట్ విక్రయించి మోసం చేశావని మొగులయ్య అడిగినందుకు ఓ రియల్టర్ కులం పేరుతో తిట్టి.బెదిరింపులకు పాల్పడ్డాడు.బాధితుడి ఫిర్యాదుతో అతనిపై పోచారం ఐటీ కారిడార్ పోలీసులు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు సీఐ రాజు వర్మ.రామంతాపూర్ ఇందిరానగర్ కు చెందిన పసుల మొగిలయ్య సిటీలోని ఓ హోటల్లో సర్వర్ గా పనిచేస్తున్నాడు.ఘట్ కేసర్ మండలం నారపల్లిలోని బాబానగర్ కు చెందిన చెరుకు శివారెడ్డి మధ్యవర్తిత్వంతో



కట్కూరి ప్రభాకర్ రెడ్డి వద్ద కొర్రెములలోని సర్వే నంబర్ 740/పీ,741/పీ,742/పీలో 100 గజాల ప్లాట్ కొనుగోలు చేశాడు.ఇటీవల ప్రభాకర్ రెడ్డి ఏకశిల నగర్లో తప్పుడు పత్రాలు సృష్టించిన కేసులో రిమాండు వెళ్లడంతో శివారెడ్డిని మొగిలయ్య తన భార్య,స్నేహితుడు కృష్ణారెడ్డితో కలిసి నిలదీశాడు.ప్లాట్ కోసం పెట్టుబడి పెట్టిన డబ్బులను తిరిగిచ్చేయా లని కోరాడు.దీంతో మొగిలయ్యను శివారెడ్డి కులం పేరుతో దూషించడమే కాకుండా తనకు పోలీసులు, రాజకీయ నాయకులు, అధికారులు తెలుసని,ఏం చేసుకుంటావో చేసుకో అని బెదిరింపులకు పాల్పడ్డాడు.బాధితుడు శుక్రవారం పోచారం పోలీసులను ఆశ్రయించగా, శివారెడ్డి పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# పెద్దేముల్ మండల కేంద్రంలో పాఠ్యపుస్తకాల పంపిణి-మండల విద్యాదికారి నర్సింగ్ రావు

**జనసముద్రం ప్రతినిధి పెద్దేముల్ (జూన్1)**

పెద్దేముల్ మండల కేంద్రంలో పెద్దేముల్ మండల విద్యాధికారి నర్సింగ్ రావు ఆద్వర్యంలో పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమము ప్రారంభించారు.ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని తేలిపారు.ఈరోజు పలు ఉన్నత పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని తేలిపారు.విద్యార్థులందరూ కూడా ఇట్టి పాఠ్యపుస్తకాలను జూన్ 12వ తేదీన బడి తెరిచిన రోజున విద్యార్థులందరికీ అందించవలెనని ప్రధానోపాధ్యాయులకు సుచించడం జరిగిందని,అదే విధంగా ఏకరూప ధుస్తులను కూడా అందించవలెనని సూచించడమైనదని మండల విద్యాదికారి నర్సింగ్ రావు తేలిపారు.ఈ కార్యక్రమములో మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంధి పాల్గొన్నారు.



# పవర్ లిఫ్టింగ్ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు ఎర్రబెల్లి సతీష్ రావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 1**

కూకట్పల్లి పరిధిలో 124 డివిజన్ మహీంద్రా హిల్స్ లోని స్నేహ జిం వెవస్థాపకులు కర్ణాటక రాజు ఆధ్వర్యంలో జరిగిన డబ్ల్యు పిసి తెలంగాణ ఓపెన్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్‌షిప్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని పవర్ లిఫ్టింగ్ పోటీలో గెలుపొందిన వారికి శనివారం నాడు బహుమతులు మరియు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు స్పాన్సర్ చేసిన ప్రైజ్ మనీ అందించిన బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు




# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 1**

కూకట్పల్లి 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రహిల్స్ కాలనీలో ఇరవై ఎనిమిది లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఎఇ శ్రావణి తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, కాలనీ అధ్యక్షులు వెంకట్ నాయక్, జి.రామారావు, మోహన్ రావు, రంజిత్, మోహన్, ఎన్.బాల స్వామి, పి.వెంకటయ్య, శ్యామ్, యాదయ్య, లక్ష్మి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ ఆంజనేయ స్వామి గణపతి నవగ్రహ విగ్రహాల ప్రతిష్ట మహెూత్సవంలోన పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 1**

కూకట్పల్లి నియోజకవర్గం లో బాలానగర్ డివిజన్,చిత్తారమ్మబస్తీ డబుల్ బెడ్ రూమ్ సైట్ లో శ్రీ ఆంజనేయ స్వామి, గణపతి మరియు నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠ మహెూత్సవంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు. గత మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా, పంచమి శుభముహూర్తంలో వైభవంగా జరుగుర్తున్న ప్రతిష్ట మహెూత్సవానికి ముఖ్యఅతిథిగా శనివారం రోజున ఆలయ నిర్మాణ దాత శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు, కమిటీ సభ్యులు రాజేశ్వరరావు కి ఘనంగా పూర్ణ కుంభ స్వాగతం పలికారు , ఆలయ అర్చకుల వేద ఆశీర్వచనములతో ఆశీర్వదించి సన్మానం చేశారు.అనంతరం ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హెూమాలు, ఆలయధ్వజారోహణం, శాంతి హెూమం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ గురించి రాజేశ్వరరావు కమిటీ సభ్యులను అడిగి తెలుసుకునీ స్వామివారి కృపకు పాత్రులైనరు. ఈ పవిత్ర కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు రమేష్, డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ కుమార్,రాజేందర్ ప్రసాద్, డివిజన్ నాయకులు వాణి నాయుడు, చంద్రప్రకాష్ రెడ్డి,నరేందర్ గౌడ్, ప్రదీప్ రెడ్డి,కన్నన్, పద్మారావు , రూప మహిళా భక్తులు పెద్ద ఎత్తున హాజరై, స్వామివారి ఆశీస్సులు పొందారు.



# ‘బక్రీద్’ పండుగ ఉన్నందున బడి బాట షెడ్యూల్ను పొడిగించి మార్చాలి.

- టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎం.ఏ.ఖాద్రీ విజ్ఞప్తి.

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే 31// కరీంనగర్**

ప్రభుత్వం బడిబాట కార్యక్రమం జూన్ 6 వ తేదీ నుంచి 19 వ వరకు నిర్వహించబోయే షెడ్యూల్ ను జూన్ 9 నుంచి జూన్ 21 వరకు పొడిగించి మార్చాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎం.ఏ.ఖాద్రీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ 7 వ తేదీన ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే ‘బక్రీద్’ పండుగ, 8 వ తేదీన ఆదివారం ఉన్నందున ఇది వరకే ప్రభుత్వం ప్రకటించిన బడిబాట షెడ్యూల్ ను ప్రజల సంస్కృతి, సాంప్రదాయం, మనోభావాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని పునరాలోచించాలని అన్నారు. ఇది వరకే సెలవుల్లో ప్రతి శుక్రవారం ప్రభుత్వ ఆదేశానుసారం విజయవంతంగా బడిబాట నిర్వహిస్తున్నామని పండుగను దృష్టిలో ఉంచుకుని పొడిగించినా ఉపాధ్యాయలోకం తప్పకుండా నిర్వహించుతామని మానవీయ కోణంలో ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

ఆదివారం 01,06.2025

## కీ"శే"మైలవరపు కోటేశ్వరరావు ధర్మపత్ని పెద్ద సుబ్బులు, జ్ఞాపకార్థం 300 మందికి అన్నప్రసాద భోజనాలు పంపిణీ కార్యక్రమం

## శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో

**జనసముద్రంన్యూస్, మే 31, కారంపూడి**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద్ కమిటీ పర్యవేక్షణలో ప్రతి శనివారం 300 మందికి అన్న ప్రసాద భోజనాలకు నకరికల్లు వాస్తవ్యులు కీర్తిశేషులు మైలవరపు కోటేశ్వరరావు ధర్మపత్ని పెద్ద సుబ్బులు, జ్ఞాపకార్థం సహకరించిన వారు వెలుగూరి శ్రీనివాసరావు ధర్మపత్ని సుశీల కుమారుడువెలుగూరి పవన్ కుమార్, కుమార్తె రావూరి సుమలత కుటుంబ సభ్యులు కలిసి సహకారం అందించారు.





ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్: భవిరిశెట్టి రామారావు, అన్న ప్రసాద్ మహిళా కమిటీ సభ్యులు మాడిశెట్టి పుష్పలత, చిన్ని లక్ష్మి, సూరే ధనలక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, సువర్ణ, భాను తేజ, చింతా సుశీల, కజం రామలక్ష్మి, తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సర్వీస్ బుక్ (సేవా పుస్తకం) అప్డేట్ చేసి ఇప్పించాలని విజ్ఞాపన.

## కొన్ని భజన ఉపాధ్యాయ సంఘాల పట్ల కొత్త డిఈవో అప్రమత్తంగా ఉండాలి.

**జనసముద్రంన్యూస్, జమ్మికుంట**
**(టౌన్) ప్రతినిధి: 31 మే**

కరీంనగర్ జిల్లా నూతన డీఈవో ఎస్. మొండయ్య కొన్నిభజనఉపాధ్యాయసంఘాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ఉపాధ్యాయుడు, టిజి బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాం. రాజయ్య మాట్లాడుతూ ఒక ప్రకటనలో తెలిపారు.

డిఈవో ఆఫీసును ప్రక్షాళన చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గుర్తు చేశారు.

చెప్పులు విడిచి లోపలికి రాగలరు అనే స్టిక్కర్ అంశం ఒక డీఈవో ఆఫీసులో పెట్టడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

మాజీ డిఈవో జనార్దన్ రావు ఆచార వ్యవహారాలు ఇంకా కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

పూజలు, భక్తి పారవశ్యాలు ఇంటి వద్ద చేసుకోవాలి కానీ ప్రభుత్వ ఆఫీసులలో మతాలకు సంబంధించిన అంశాలను ఉంచడం అవివేకానికి నిదర్శనంగా భావించవచ్చు.

డిఈవో కార్యాలయం లో స్వాతంత్ర్య పోరాట సమరయోధుల చిత్రపటాలు, సైంటిస్ట్ ల చిత్రపటాలు,భారతరాజ్యాంగంనిర్మాత ఫోటోలు, వీరనారీ మణుల ఫోటోలు, తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఫోటోలు పెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.





రాం. రాజయ్య కు సంబంధించిన సర్వీస్ బుక్ (సేవాపుస్తకం)అప్డేట్ చేసి ఇవ్వాలని మానకొండూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్ది స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాపాక శ్రీనివాస్ కు, మానకొండూర్ మండల ఇన్ చార్జీ విద్యాశాఖఅధికారిమియాపురం మధుసూదనాచారికి దరఖాస్తులు చేయడం జరిగింది.

నెలలు గడిచినప్పటికినీ సేవా పుస్తకం ఇవ్వడంలో పరోక్ష వేధింపులకు పాల్పడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారు.

ఈ విషయమై కరీంనగర్ జిల్లా నూతన డిఈవో ఎస్. మొండయ్య మరియు ఆర్.జె.డి. వరంగల్ కె. సత్యనారాయణ రెడ్డి తక్షణమే స్పందించి సేవా పుస్తకం ఇప్పించే దిశగా ఆదేశాలు జారీ చేయాలని "డిమాండ్" చేశారు

## కులం పేరుతో దూషించి అడ్డుకొని దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయలి.- సిఐటియు,కెవిపిఎస్ డిమాండ్

**జనసముద్రంన్యూస్, మే 31,**

సిఐటియు,కెవిపిఎస్ తాండూర్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులుకేశ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినా దళితులు గ్రామంలో వివాహాలు చేసుకొని గ్రామంలో హనుమాన్ టెంపుల్ నుంచి ఊరేగింపు తీయకుండా అడ్డుకొని దౌర్జన్యం చేసి కులం పేరుతో దూషించి నాన బూతులు తిట్టిన అగ్రకుల పెత్తంధారు యువకులు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



తాండూరు మండలం బెల్కటూర్ గ్రామంలో దళిత యువకుడు వినయ్ కుమార్ అనే వ్యక్తి తేదీ 18/5/2025నాడు వివాహం చేసుకొని రాత్రి 10:30గంటలసమయంలోగ్రామంలో ఊరేగింపుగా వెళితే బెల్కటూరు గ్రామం అగ్రకులానికి చెందిన మద్దూర్ అశోక్,మద్దూరు ప్రవీణ్,కే.చరణ్,ఈడిగి శివకుమార్,సహా పెద్ద సమూహంగా కలిసి దళిత యువకుడి ఊరేగింపుని అడ్డుకొని కులం పేరుతో ధుషించి గ్రామంలో ఊరేగింపు తీయడానికి మీకు ఎంత ధైర్యం హనుమాన్ టెంపుల్ దేవాలయం నుండి ఊరేగింపు తీయకుండా అడ్డుకొని దౌర్జన్యంగా కులం పేరుతో దూషించి దాడి చేసి భయభ్రాంతులకు గురిచేసిన నేటికీ దళితులపై బహిరంగంగాదాడులు జరుగుతున్నాయి.

అవమానించడం అడ్డుకోవడం నేటికీ కులవివక్ష, అంటరానితనం కొనసాగడం సిగ్గుచేటు అయిన విషయమని అలాంటి వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకుని వెంటనే అరెస్టు చేయాలని దళితులపై దాడిని శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. తాండూర్ మండల ఎంఆర్ఓ,ఎస్సై గ్రామాన్ని సందర్శించి దళితులకు రక్షణగా పోలీస్ బందోబస్తు పికెటింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్కటూర్ గ్రామ యువకులు జె.వెంకటేష్,ఎం.నవీన్‌కుమార్,ఏం.అశోక్,ఎం.మహేష్,జి.మధుఏం.బిచ్చప్ప తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ ఏసిపి కి ఘన సన్మానం

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా**
**రిపోర్టర్ మే 31 //హుజురాబాద్**

హుజురాబాద్ ఏసిపి మాధవి కి తెలంగాణ బిసి సిటిజన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

పదోన్నతిపై హుజురాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్( ఏసిపి )గా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన గౌరవ శ్రీమతి వి మాధవి ని తెలంగాణ సిటిజన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించనైనది. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ హుజురాబాద్ కు మాధవిఏసీపిగారావడంపట్లహర్షాన్నివ్యక్తపరచినారు.



ఇంతకుముందు హుజురాబాద్ టౌన్ సిఐ గా పనిచేసిన మాధవి మంచికి మారుపేరుగా నిలచినారని అభిప్రాయపడుతూ, ఏసీపీగా అంతకుమించి సామాన్యులకు తమ వంతు సేవలను అందించి రాష్ట్రములోనే ఒక ఉత్తమ పోలీస్ అధికారినిగా రాణిస్తారని ప్రగాఢ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పట్ల నిబద్ధతతో వ్యవహరిస్తూ, నియమ నిబంధనలను అనుసరించి శాంతి భద్రతలను కాపాడాలని కోరినారు.

అదేవిధంగా ఈ ప్రాంతం యొక్క అన్ని వర్గాల ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ అందరి ఆదరాభిమానాలనుచూరగొనాలని ఆకాంక్షించినారు.

ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఆలేటి రవీందర్, ప్రధాన కార్యదర్శి సందేల వెంకన్న, కోశాధికారి ఆకుల సదానందం, కార్యదర్శి ఉప్పు శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సర్పంచ్ పరందాములు, తాటిపాముల కనకయ్య,ఇప్పకాయల సాగర్, ఇప్పలపల్లి నరేష్,బుర్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## "పొగాకు ఉత్పత్తుల వాడకం ఆరోగ్యానికి హానికరం"

## ....జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ మే 31**

మహబూబాబాద్ జిల్లా లో పొగాకు ఉత్పత్తులు వాడకం ఆరోగ్యానికి హానికరమని, అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయని ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన సమావేశంలో జిల్లా జడ్జి ఈ విధంగా మాట్లాడడం జరిగింది ఈ సందర్భాన్ని పురస్కరించుకొని న్యాయశాఖ ఉద్యోగులందరికీ చేత "మేము పొగాకు ఉత్పత్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించబోమని" వారి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. పొగాకు వాడడం వలన అనేక రకాలైనటువంటి జబ్బులు వస్తాయని జడ్జి ఈ సందర్భంగా చెప్పడం జరిగింది. ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటి క్యాన్సర్, గుండె జబ్బులు, స్ట్రోక్, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి మరియు ఇతర అనారోగ్యాలకు ఇది కారణమవుతుంది. పొగాకులో ఉండే రసాయనాలు ఊపిరితిత్తులు, నోరు, గొంతు, అన్నవాహిక, మూత్రాశయం మరియు ఇతర అవయవాల్లోక్యాన్సర్‌వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయి.





ధూమపానం గుండెపోటు, స్ట్రోక్, అధిక రక్తపోటు మరియు ఇతర గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది.

ధూమపానం సంతానోత్పత్తిని తగ్గిస్తుంది మరియు గర్భిణీ స్త్రీలలో గర్భధారణలో సమస్యలు వస్తాయని ధూమపానం మధుమేహం వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది.

పొగాకు వాడకాన్ని మానేయడం ద్వారా, ఈ ప్రమాదాల నుండి రక్షించవచ్చు మరియు మంచి ఆరోగ్యం కోసం ప్రయత్నించవచ్చు.

కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణతేజ్,జిల్లాకోర్టుపరిపాలనాధికారి క్రాంతికుమార్, మొదలైన వారు పాల్గొన్నారు.

## 26వ వార్డు లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, మే 31, మాచర్ల :**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 26వ వార్డులో శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.

ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ షేక్ జానీ భాష పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జానీ భాష మాట్లాడుతూ జూన్ 1 ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే మే 31 శనివారం పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం సంక్షేమం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని అన్నారు. మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడపడానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ మైనార్టీ టిడిపి టౌన్ ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ రసూల్, షేక్ జాన్ అహ్మద్, పార్వతి, మణికంఠ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 8వ వార్డు లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం



జనసముద్రంన్యూస్, మే31,మాచర్ల:

జూన్ నెల 1వ తేదీన ఆదివారం కావడంతో మే 31 శనివారం రోజే ఒకరోజు ముందు గానే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని ఎనిమిదో వార్డు నందు పింఛన్ పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు టిడిపి నాయకులు మద్దిగపు శ్రీనివాసరెడ్డి, భాగం హనుమంతు, గెల్లిపోగు మరియదాసు, వంకాయలపాటి రాజ్ కుమార్, పీట్ల బాబు, కలివెల మరియదాసు మరియు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పింఛన్ కార్యక్రమంలో పాల్గొని పింఛన్లు అందజేయడం జరిగింది.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న కొమెర దుర్గారావు





**జనసముద్రంన్యూస్, మే31, మాచర్ల :**

మాచర్ల నియోజక వర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగా మాచర్ల పట్టణం లో 22వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, 57వ బూత్ ఇన్చార్జి కొమెర శ్రీను , 22 వార్డు అధ్యక్షులు బత్తుల దుర్గారావు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు

**జనసముద్రంన్యూస్, మే31, వెల్దుర్తి మండలం :**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామంలో జూన్ 1న ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే అనగా మే 31 శనివారం రోజే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల ఏడు కొండలు (బీసీ కొండలు), బోయిన చిన్న లింగయ్య, అక్కిరెడ్డి మరియు పలువురు టీడీపీ నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతి పౌరుడు సమాజం పట్ల అవగాహన ఉండాలి

## చింతపల్లి ఎస్సై రామ్మూర్తి

**జనసముద్రంన్యూస్, మే31,**

పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా చింతపల్లి మండలం వర్గాల గ్రామంలో గ్రామస్తులకు పౌర హక్కులపై మరియు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ముత్యాల రామ్మూర్తి అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కుల వివక్ష, అంటరానితనం, హక్కులకు భంగం కలిగించడం తదితర అంశాల పై అవగాహన కల్పించారు. గ్రామంలో కుల మతాలకు అతీతంగా అందరూకలిసి మెలిసి ఉండాలని, ఎవరు కూడా కులం, మతం పేరిట దూషించడం చేయవద్దని సూచించారు. ప్రజలు పౌర హక్కుల పై అవగాహన కలిగి ఉన్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు.

కుల వివక్ష లేకుండా గ్రామంలో అందరూ సోదర భావంతో కలసిమెలసి ఉండాలన్నారు. గ్రామంలో అంటరానితనం వంటి అమానుషమైన చర్యలకు పాల్పడే వ్యక్తులపై చర్యలు తప్పమన్నారు. చింతపల్లి మండలంలో ఎక్కువగ్రామాలలోభూవివాదాలుచోటుచేసుకుంటున్నాయని వాటిపై అవగాహన పెంచుకొని సమస్యలను పరిష్కరించుకుని ప్రతి ఒక్కరూ తగాదాల రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. అదేవిధంగా డ్రగ్స్ గురించి అవగాహన కలిగి ఉండడం చాలా ముఖ్యమని శరీరానికి చాలా హానికరమైనవని కేంద్రం నాడి వ్యవస్థను ప్రభావితం చేసి మానసిక స్థితి మరియు స్పృహను మారుస్తాయని,డ్రగ్స్ వినియోగం వ్యసనానికి దారి తీయవచ్చు అన్నారు.ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు .

## కిడ్ జీ ప్రైమరీ స్కూల్ ను ప్రారంభించిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.31)**



జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపల్ చౌదర్ గూడా గ్రామ పరిధిలోని వెంకటాద్రి టౌన్ షిప్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కిడ్ జీ ప్రైమరీ స్కూల్ ను ప్రారంభించిన మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన స్కూలు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.స్కూల్ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని క్వాలిఫైడ్ టీచర్లచే బోధనలు నిర్వహించాలని,ప్రతి స్టూడెంట్ పట్ల శ్రద్ధ తీసుకోవాలని యాజమాన్యానికి సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యంతో పాటు చౌదర్ గూడ గ్రామ మాజీ సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్,కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## దుర్గమ్మ పెద్దమ్మ అమ్మవార్ల ఉత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.31) జనసముద్రం న్యూస్**

ఆలేరు మండలం శ్రీనివాసాపురం గ్రామంలో దుర్గమ్మ,పెద్దమ్మ అమ్మవార్ల పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నవ్య శోభన్ బాబు, బిఆర్ఎస్ నాయకులు రమనర్సయ్య,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాట్ కామెంట్స్



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 1**


కూకట్పల్లి కాళేశ్వరం కట్టి రాష్ట్రానికి నీళ్ళు అందించిన నాయకుడు కేసీఆర్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభివృధి చేసిన మాజీ సీఎం కేసీఆర్ కి నోటీసులు అందించడం దుర్మార్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ విచారణకు హాజరవుతారు కడిగిన ముత్యంగా బయటికి వస్తారు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

అవినీతికి తావులేకుండా తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపారు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ బిజెపిలలో బిఆర్ఎస్ విలీనం అవుతుందని దుష్ప్రచారం చేస్తున్నారు

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఎవరెన్ని లీకులిచ్చిన బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టంగా ఉందని ప్రజల పక్షాన పోరాడుతాం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలంగాణ ప్రజలందరూ కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రి చేయడానికి సిద్ధంగా ఉన్నారు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బిఆర్ఎస్ పార్టీ పైన దుష్ప్రచారాలు చేయడం కేటీఆర్ , కెసిఆర్ పైన అడ్డగోలుగా మాట్లాడడం సరికాదు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బిజెపి కాంగ్రెస్ పార్టీల బడే భాయ్ , చోటేబాయ్ లను ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రశ్నిస్తాం. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

# కేస్లీ తండాకు ఆర్టిస్ట్ బస్సు సౌకర్యం కల్పించాలి బీఆర్ఎస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్ నాయక్



**వెల్దండ,మే 1(జనసముద్రం న్యూస్)**

వెల్దండ మండలం కేస్లీతండాకు ఆర్టిసి బస్సు సౌకర్యం కల్పించాలని బీ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మీడియా డిమాండ్ చేశారు ఏండ్లు తరబడి తమ తండాకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ సందర్భంగా పేర్కొన్నారు

హైదరాబాద్ నుంచి తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి కి అనేక బస్సులు వస్తున్నాయని మా తండాకు మాత్రం బస్సు సౌకర్యం లేదని ఆవేదనవ్యక్తం చేశారు కొంచెం నాయకులు అధికారులు గుర్తించి బస్సు సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా తెలియజేశారు

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు : ఎస్సై రాజ్ కుమార్.




**జనసముద్రం న్యూస్, పినపాక, మే 31.**

వ్యాపారస్తులు నకిలీ విత్తనాలు అమ్ముతే కఠిన చర్యలు తీసుకుంటామని తనిఖీలలో నకిలీ విత్తనాలు లభిస్తే పీడీ యాక్ట్ అమలు చేస్తామని ఈ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ అన్నారు. నకిలీ విత్తనాల అమ్మతే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో డి.ఎస్.పి, సీఐ ఆదేశాలతో అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావుతో కలిసి శనివారం మండలంలో తనిఖీలు చేపట్టారు. ఫర్టిలైజర్స్ & పెస్టిసైడ్స్, సీడ్స్ దుకాణాలను పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులు సంయుక్త తనిఖీలు నిర్వహించారు. విత్తనాల స్టాక్, రిజిస్టర్ లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని విత్తనాలు అధిక దిగుబడులు వస్తాయని పురుగుమందుల వాడకం తక్కువగా ఉంటుందని గ్రామాలలో ఏజెంట్లుగా పెట్టుకొని ఆ విత్తనాలను విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. నకిలీ విత్తనాల విక్రయాలపై నిఘా ఉంచుతామని, తనిఖీలు చేసి పట్టుపడితే చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. నకిలీ విత్తనాలు అమ్మవద్దని ప్రభుత్వం నిషేధించిన పురుగుమందులను విక్రయిస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దుకాణాలలో ఉన్న నిల్వలు రిజిస్టర్లలో నమోదు వివరాలను తనిఖీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాల మనుగడ కోసం పొగాకు నిర్మూలన : డాక్టర్ దుర్గాభవాని.



**జనసముద్రం న్యూస్,పినపాక, మే 31.**

పొగాకుదుష్ప్రభావాలగురించిఅవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటామని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ దుర్గాభవాని, మధు తెలిపారు. శనివారం పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

అనంతరం డాక్టర్ దుర్గాభవాని మాట్లాడుతూ భవిష్యత్తు తరాలను పొగాకు నుంచి రక్షించడానికి ఏమి చేయాలో అవగాహన పెంచడమే ఈ దినోత్సవ లక్ష్యమని అన్నారు. 1987 నుంచి ప్రపంచ ఆరోగ్య సంస్థ పొగాకు రహిత ప్రపంచం కోసం ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి చేస్తోందని తెలిపారు. పొగాకు సేవించేవారి వల్ల వారితో కలిసి జీవించే వారి ప్రాణాలూ ప్రమాదంలో పడతాయన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవం




**జనసముద్రం న్యూస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి:**

ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం చిన్న గోపతి గ్రామంలో ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పారా లీగల్ వాలంటీర్ కోయిన్ని శంకర్రావు మాట్లాడుతూ పొగాకు నివారణ అందరి బాధ్యత అని ఈ పొగాకు చుట్ట బీడీ సిగరెట్ అంబర్ పాన్ పరాక్ ఇలా ఈ విధంగా అనేక రూపాలలో ఉంటుందని దీనివలన క్యాన్సర్కు కారణమయ్యే ప్రమాదాలు ఉన్నాయనికాబట్టి ఈ పొగాకు నివారణ కొరకు అందరూ పాటుపడాలని యూత్, కొంటెకారు పిల్లలకు కోయిన్ని శంకర్ రావు, సందేశం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో చిన్నగోపతి గ్రామ ప్రజలు యూత్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.31) జనసముద్రం న్యూస్ బీబీనగర్**

మండలం బ్రాహ్మణపల్లికి చెందిన కొలను లక్ష్మణ్ రెడ్డి ప్రథమ కుమారుడు భాస్కర్ రెడ్డి అనూష ల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్కజైపాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి,ఆల్వా మహిపాల్ రెడ్డి,పంతులు నాయక్,జక్కి నాగేష్,గుదే శ్రీశైలం,రవి నాయక్,పచ్చిమట్ల వంశీ,కొలను దేవేందర్ రెడ్డి,కొలను కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుమీద రోడ్డు వేయాలనుకోవడం అవివేకం, అశాస్త్రియం సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 31**

కూకట్పల్లి మక్దుమ్ నగర్ నుండి సీసల బస్తి వెళ్లే దారి నూతనంగా సిసి రోడ్డు వేయడానికి కాంట్రాక్టర్ వారం రోజుల క్రితం రోడ్డును జెసిబి తో తోవి వదిలేయడంవల్లప్రజలుఅసౌకర్యానికిగురవుతున్నారని తెలుసుకొని నేడు సిపిఐ బృందం ఆ ప్రాంతాన్ని పర్యవేక్షించడం జరిగింది.

ఈ సందర్భంగా స్థానికులు సిపిఐ నాయకత్వంతో మాట్లాడుతూ వారం రోజుల కింద తవ్వి అలాగే వదిలేశారని, తవ్వినప్పుడు డ్రైనేజ్ మూతలు పగలడం వల్ల డ్రైనేజ్ పొంగిపొర్లుతుందని ఈ విషయం తెలిసినప్పటికీ అటు కాంట్రాక్టర్ ఇటు అధికారులు కనీస చర్యలు తీసుకోలేదని, అలాగే రోడ్డుపైనే మరో రోడ్డు వేయడం అధికారుల అలసత్వానికి నిదర్శనం అని అన్నారు.

ఇదే విషయాన్ని ఏ ఈ తిరుపతి తో సిపిఐ కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడగా మాకు డిపిఆర్ అలాగే ఉన్నది మేము అలాగే వేస్తామని చెప్పడం ఒక అధికారి నిర్లక్ష్యం తెలియజేస్తుందని, ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయడం తగదని కేవలం కాసుల కక్కుర్తి పడకుండా ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలనిసిపిఐపార్టీగా డిమాండ్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శిలు హరినాథ్ రావు, రాములు, కార్యవర్గ సభ్యులు వి శ్రీనివాస్, సదానంద్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు,స్థానికులు వంశీ, విష్ణు, రామ్ రెడ్డి, సిపిఐ నాయకులు సాయిలు, ఇమామ్, రవి, సామెల్, ప్రభాకర్ మరియు బస్తివాసులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజరాజేశ్వరి స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ముదిగంటి విష్ణువర్ధన్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ 31 వేములవాడ**

వేములవాడ ప్రముఖ ప్రసిద్ధి గాంచిన మరో కాశి పేరుపొందిన రాజరాజేశ్వరి స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖ సంఘ సేవకులు తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు తెలంగాణ యూత్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు ముదిగంటి విష్ణువర్ధన్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని

రాజరాజేశ్వరస్వామికిప్రత్యేక పూజలు నిర్వహించారు. ముదుగంటి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ శివనామ స్వర్ణ ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రం రాజరాజేశ్వర స్వామి దేవాలయం అని ఆయన అన్నారు.



ప్రజలు రైతాంగం సుభిక్షంగా ఉండాలని పాడి పంటలతో విరజిల్లాలని పూజలు నిర్వహించినట్టు వారు తెలిపారు. రాజేశ్వర స్వామి కరుణ కటాక్షం అందరికీ మంచి జరగాలని వారు వేడుకున్నారు మన సనాతధర్మం భావితరాలకు అందించవలసిన బాధ్యత అందరి పని ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో అలుపెరిగి పోరాటం చేసిన చర్చ వేదికలు పెట్టి తెలంగాణ సమాజాన్ని యువతను విద్యార్థులను ప్రజలను జాగృతి పరిచిన గొప్ప వ్యక్తి ముదుగంటి విష్ణు రెడ్డి శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో వేద పండితులతో బ్రాహ్మణ ఉత్తములతో ఆశీర్వచన చేయడం జరిగింది. వారి వెంట ప్రముఖ సామాజికవేత్త రాష్ట్ర గవర్నర్ గారిచే తెలంగాణ రాష్ట్రస్థాయి సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ ,సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘం జిల్లా కార్యదర్శి ఈరెడ్డి రాజిరెడ్డి, చింతల సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ చాలీసాతో చింతలన్నీ దూరం



- ప్రతి రోజు ప్రతి ఒక్కరు హనుమాన్ చాలీసా పటించాలి
- హిందూ ధార్మిక పరిషత్ కన్వీనర్ గాజుల బస్వరాజ్

**జనసముద్రం ప్రతినిధి తాండుర్ (మే 31.)**

హనుమాన్ చాలీసా పటించడం ద్వార జీవితంలో చింతలన్నీ దూరం అవుతాయని హిందూ ధార్మిక పరిషత్ కన్వీనర్ గాజుల బస్వరాజ్ అన్నారు హిందూ ధార్మిక పరిషత్,శ్రీ నేతాజీ విద్యాభవన్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా చిన్నారులకు నిర్వహించిన హనుమాన్ చాలీసా పఠనం,భగవద్గీత శ్లోకాల పారాయణం శిబిరం శనివారం ముగిసింది.

ఈ సందర్భంగా నెలరోజుల పాటు చిన్నరులకు హనుమాన్ చాలీసా నెర్పించిన ఉపాధ్యాయురాలు అనురాధను నిర్వాహకులు సన్మానించారు.ముగింపు సందర్భంగా చిన్నారులు ఆలపించిన హనుమాన్ చాలీసా భగవద్గీత శ్లోకాలు ఆకట్టుకున్నాయి.

అనంతరం హిందూ ధార్మిక పరిషత్ కన్వీనర్ గాజుల బస్వరాజ్ మాట్లాడుతు వ్యక్తిగత జీవితంలో ఆర్తికం,అనారోగ్యం ఇతర సమస్యలు ఏవైనా హనుమాన్ చాలీసా పారాయణం ద్వార అన్నీ సమస్యలు దూరం అవుతాయన్నారు.ప్రతి ఒక్కరు ప్రతిరోజు హనుమాన్ చాలీసా,భగవద్గీత పారాయణం అలవర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక పరిషత్ ధర్మకర్తలు వేణుగోపాల్ రెడ్డి,పటేల్ విజయ్ కుమార్,రమేష్,పాఠశాల యాజమాన్యం మణిమాల,అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీనే ముద్దు. మున్సిపాలిటీ వద్దు : సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి.


- మేధావులారా మేలుకోండి..!యువకుల్లారా ఆలోచించండి..!
- మున్సిపాలిటీ ఏర్పడి 20 ఏళ్లు, అభివృద్ధి, ప్రగతి జాడేది..?

**జనసముద్రం న్యూస్, మణుగూరు, మే 31.**

నిర్మాణాత్మక, శాశ్వత ప్రజా ప్రయోజనాల కోసం తీసుకొనే నిర్ణయాలను మాత్రమే ప్రజలు హర్షిస్తారని, తమ తాత్కాలిక రాజకీయ భవిష్యత్ కోసం కొందరు రాజకీయ నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం ఆలోచించి వ్యవస్థలను, సంస్థలను నిర్వీర్యం చేసి మణుగూరు మున్సిపాలిటీ ఏర్పాటు చేశారని,అదే ఇక్కడి ప్రజలకు తీరని శాపంగా మారిందని, అలాంటి నాయకులు స్వార్థపు ఆలోచనలతో చేసే పనులతో ప్రజాగ్రహానికి గురి కాబడతారన్నది నేటి పాలకులలు గుర్తెరగాలని ప్రముఖ సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి అన్నారు. మణుగూరు మున్సిపాలిటీ ఏర్పడి నేటితో 20 సంవత్సరాలు పూర్తయిందని, అయినా పట్టణంలో ని వార్డులలో ప్రగతి అభివృద్ధి జాడ మచ్చుకైన కనిపించడం లేదని, మున్సిపాలిటీ వద్దు పంచాయతీ ముద్దు అంటూ ప్రజలు భావిస్తున్నారని, శనివారం ఆయన మీడియాకు ఓ బహిరంగ ప్రకటన విడుదల చేశారు. 2018లో అనాటి పాలకులు

మణుగూరు మున్సిపాలిటీలో రేగుల గండి, చెరువు ముందు సింగారం అశోక్ నగర్ ఇప్పల సింగారం కూనవరంమద్దలగూడెం గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేయాలని, ఆనాటి కలెక్టర్ వినతి పత్రం అందజేశారని, 2017 వ సంవత్సరంలో జీవో నెంబర్ 200 ద్వారా నాటి గవర్నర్ నరసింహన్ ద్వారా మున్సిపాలిటీలో ఎన్నికలు నిర్వహించాలని ప్రయత్నించారని, నేడు ఆనాటి పాలకులే తిరిగి ఈనాటి పాలకులుగా మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం, రాయి గూడెం, కుంకుడు చెట్ల గుంపు, కమలాపురం గ్రామాలను తిరిగి పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని కోరుతూ 2025 మార్చి 12న స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారని, ఆనాడు మేజర్ పంచాయతీ గా ఉన్న మణుగూరును మున్సిపాలిటీగా ఏర్పాటు చేసినరే తిరిగి మున్సిపాలిటీ వద్దు పంచాయతీ కావాలంటూ ఎలా ప్రతిపాదనలు పంపుతారు అంటూ రవి ప్రశ్నించారు. పాలకుల రెండు నాలుకల ధోరణి ఇది నిదర్శనంగా కనిపిస్తుందని ఆయన తెలిపారు.





GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

MUNICIPALITIES – Constitution of Manuguru Gram Panchayat as Municipality - Orders – Issued.
MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (ELE.II)DEPARTMENT

G.O. Ms. No. 559 Dated: 31st May, 2005.

Read the following:

1. G.O.Ms.No. 39, MA & UD Department, dated. 3.02.1995
2. From the C&D.M.A, Hyderabad letter Roc.No.23482/2004-Elec.I, Dated 11.12.2004.
3. From the District Collector, Khammam Lr.Rc.No. P6/2033/2004, dated. 18.5.2005
4. G.O.Ms.No. 190 P.R.&RD(Pts.IV)Department, dated: 31-5-2005.

ORDER:

In pursuance of the recommendation of the Commissioner and Director of Municipal Administration, Hyderabad, in his letter 2nd read above, and in view of the provisions under the Andhra Pradesh Transitional Area and Smaller urban Areas (Fixation of criteria) Rules, 1995 issued in the G.O.1st read above the Government after careful examination have decided to constitute the areas covered under Manuguru Gram Panchayat as Municipality.

2. Accordingly, the following Notification shall be published in the Andhra Pradesh Gazette dated 31.5.2005.

3. The Commissioner, Printing, Stationery and Stores purchase, Hyderabad is requested to publish the following Notification in the Extraordinary issue and to furnish 100 copies to the Government.

NOTIFICATION

In exercise of the powers conferred by clause (42-a) of section 2 of the Andhra Pradesh Municipalities Act, 1965 (Andhra Pradesh Act 6 of 1965), read with rule 3 of the Andhra Pradesh Transitional Area and Smaller Urban Areas (Fixation of Criteria) Rules, 1995 issued in G.O.Ms.No.39, M.A.&U.D Department, dated the 3rd February, 1995, the Governor of Andhra Pradesh hereby declares, the areas covered under the erstwhile Manuguru Gram Panchayat of Khammam District as smaller urban area with immediate effect, and the Manuguru Municipality is deemed to have been constituted under sub section (1) of section 3 of the aforesaid Act.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)
VEENA ISH
SECRETARY TO GOVERNMENT

To
The Commissioner,
Printing, stationery & Stores Purchase, Hyderabad.
The Secretary, State Election Commission, 3rd Floor, Budha Bhavan, Secunderabad.
The Commissioner and Director of Municipal Administration, Hyderabad.
The District Collector, Khammam District
The Revenue Divisional Officer, Khammam.......................
The Sarpanch, Manuguru Gram Panchayat, Khammam.
The District Panchayat Officer, Khammam District.
The Director of Local Fund Audit, Hyderabad.
The Director of Town and Country Planning, Hyderabad.
The Engineer-in-Chief(Public Health), Hyderabad.
The Project Co-Ordinator, A.P.S.U.P. Project, Hyderabad.
Copy to:
The P.R.&R.D.Department.
The Law (A) Department.
PS to Special Secretary to CM
PS to Minister (MA)
PS to Principal Secretary(MA)
PS to Principal Secretary(IC)MA
SF/SC

// Forwarded :: By order //

SECTION OFFICER

2005 సంవత్సరంలో ఏర్పడిన మణుగూరు మున్సిపాలిటీ నేటితో 20 సంవత్సరాలు గడిసాయని, ఏ ఒక్క పక్క సమగ్ర అభివృద్ధి జాడలే లేవన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో అన్నారం, చిన్నరాయి గూడెం, గ్రామాల ప్రజలు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారన్నారు. భారీగా పనులు వసూలు చేస్తున్న అందుకు తగ్గ అభివృద్ధి ఎందుకు జరగడం లేదన్నారు. మున్సిపాలిటీలో కొందరు రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందరే తప్ప సాటి గిరిజన ప్రజానికం లో మాత్రం ఎటువంటి అభివృద్ధి లేదన్నారు. యువకులు,కార్మిక, కర్షిక ప్రజలందరూ ఆలోచించి రాజకీయ గ్రహణాలను తొలగించి,ఓట్ల కోసం, రాజకీయ ఉనికి కోసం పాటుపడే నాయకులకు బుద్ధి చెప్పాలని కోరారు. 20 సంవత్సరాల మున్సిపాలిటీగా అనేక గిరిజన గ్రామాల ప్రజలు ఉపాధి హామీ పథకానికి దూరమయ్యారని, అలాగే రైతులు కేంద్ర ప్రభుత్వ పథకాలను అందుకోలేక అనర్హులుగా మిగిలిపోయారన్నారు. మున్సిపాలిటీ ఏర్పటుతో సరాసరి ఒక్కొక్క కుటుంబానికి ఉపాధి హామీ పథకం మరే ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలను అందుకోలేక 20 లక్షల రూపాయల వరకు ఆర్థికంగా నష్టపోయారన్నారు. ఇటీవల ఏర్పడిన కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ఏజెన్సీ మండలం లోని చుంచుపల్లి మండలం ను తొలగించి కార్పొరేషన్ ఏర్పాటు చేసారని,ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరు లో మున్సిపాలిటీనితో ప్రజలు ఆర్థిక స్థితిగతులను కోల్పోయినా రాని విమర్శించారు. గతంలో 2022 లో 200రూ. ఉన్న నల్లా బిల్లును న్యాయ పోరాటం ద్వారా 100/ మార్పించి ప్రజలకు నాయ్యం చేసానని,2020 లో మున్సిపాలిటీలో పన్నుల మీద పోరాడి ,బార్ అండ్ రెస్టారెంట్ అనుమతులను అడ్డుకున్నానని తెలిపారు.అలాగే మణుగూరు మున్సిపాలిటీని తొలగించి పంచాయతీ గా మార్చేందుకు నాయ్య పోరాటం చేస్తున్నామని చెప్పారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు అవకాశం కలిపిస్తే పోటీలో నిలిస్తానని, ప్రతి ఒక్కరికి విద్య, వైద్యం,ఉపాధి, విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కోసం పని చేస్తానని తెలిపారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యధిక ప్రజల భాగస్వామ్యానికి ఆనవాలు మన పంచాయతీలు. ఇవి పరిపాలనా వికేంద్రీకరణ నమూనాలని,అంతే కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు అత్యంత చేరువగా ఉండే ప్రజాప్రతినిధి వ్యవస్థ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని, పల్లెల ప్రగతే, దేశ ప్రగతి అని మహాత్మా గాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం ఎన్ని చట్టాలు చేసినా, నేటికీ అది కలగానే మిగిలిపోయిందని కానీ దానిని సాధించేందుకు ప్రతి ఒక్కరూ తనతో కలిసి రావాలని పిలుపునిచ్చారు.నిరంతర శాఖాపరమైన అధికారుల సమీక్షలతో స్థానిక సంస్థలను స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించిన నాడే నిజమైన ప్రజాస్వామ్యం గ్రామ స్థాయికి చేరుతుందన్నారు. అప్పుడే గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుందని, యువకులు మేధావులు, కార్మికులు, కర్షకులు, జర్నలిస్టు సోదరులు అంతా కలిసి ముందుకు కదలాలని, 20 ఏళ్ల మున్సిపాలిటీ ప్రగతిని, ప్రతి గ్రామానికి చేర్చాలని, మున్సిపాలిటీ వద్దు.. పంచాయతీ ముద్దు అంటూ ముందు రావాలని కోరారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# పవర్ ప్లాంట్ ఉత్తమ ఉద్యోగులుగా ఇద్దరు ఎంపిక

**జనసముద్రం న్యూస్ జైపూర్ మే 31:**

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగిందని ఏరియా డీజీఎం పర్సనల్ & అధికార ప్రతినిధి అజ్మీర తుకారం అన్నారు, డీజీఎం పర్సనల్ & అధికార ప్రతినిధి అజ్మీర తుకారం మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కే రాజేష్ కుమార్ (డీజీఎం) (ఎంపీ & ఎస్), సి అజయ్ కుమార్ ఓవర్సీస్ (సివిల్) ను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగిందని 2024-2025 సంవత్సరానికి ఆపరేషన్ & మెయింటెనెన్స్ విభాగంలో రోజువారి ప్రణాళికలు చేస్తూ ప్లాంట్ ఓవర్ హాలింగ్ లో ఉత్తమ సేవలు అందించారని , కే రాజేష్ కుమార్ (డీజిఎం) ను జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ నుండి ఉత్తమ అధికారిగా ఎంపిక చేసినట్లు కొత్తగూడెంలో జరిగే సెంట్రల్ ఫంక్షన్ లో సింగరేణి సంస్థ తరఫున సన్మానించనున్నట్లు, సివిల్ విభాగంలో ఉత్తమ సేవలు అందించినందుకు





గాను
సి .అజయ్ కుమార్ (ఓవర్సీస్) సివిల్ ను ఎంపిక ఉత్తమ ఉద్యోగ ఎంపిక చేసినట్టు జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో జరిగే సింగరేణి దినోత్సవ వేడుకలలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిహెచ్ చిరంజీవి, జనరల్ మేనేజర్ కే శ్రీనివాసులు చేతుల మీదుగా ఘన సన్మానం చెయ్యనున్నట్టు, జూన్ 2వ తేదీన జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ సింగరేణి దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ వేడుకలలో భాగంగా జూన్ రెండవ తేదీన ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు పవర్ ప్లాంట్ మెయిన్ గేట్ నుండి పరిపాలన భవనం వరకు టి రన్ ఉంటుందని, ఉదయం 9 గంటలకు ముఖ్య అతిథుల చేత జెండా ఆవిష్కరణ,సాయంత్రంఏడుగంటలకుఆడిటోరియం లో జరిగే కార్యక్రమంలో ఉత్తమ ఉద్యోగి సన్మానం, సంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు

# జైపూర్ సింగరేణి థర్మల్ ప్లాంట్ లో సింగరేణి జిఎం (ఎడ్యుకేషన్) పర్యటన





**జనసముద్రం న్యూస్ జైపూర్ మే 31:**

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల పిల్లల విద్య కోసమై సింగరేణి ఆధ్వర్యంలో సి బి ఎస్ ఇ పాఠశాల ఏర్పాటుకు సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు చేసిన కృషి ఫలించి, ఇటీవల కాలంలో సింగరేణి సంస్థ చైర్మన్ ఎన్ . బలరాం (ఐ ఆర్ ఎస్ )ఆమోదం తెలిపారు, దానిలో భాగంగా సింగరేణి జిఎం (ఎడ్యుకేషన్) జి శ్రీనివాస్, శనివారం రోజున జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో పర్యటించి పాఠశాల నిర్మించే ప్రతి పాదిత స్థలాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం తాత్కాలిక భవనంలో పాఠశాలను ప్రారంభించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అధికారులను ఆదేశించినట్టు, తాత్కాలిక భవనాన్ని పరిశీలించి, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో పాఠశాల ఏర్పాటుకు (డైరెక్టర్) ఈ అండ్ ఎం డి సత్యనారాయణ రావు ఎంతో కృషి చేశారని అన్నారు, ఈ కార్యక్రమంలో పవర్ ప్లాంట్ ఈడీ, చెన్నకేశవుల చిరంజీవి, జనరల్ మేనేజర్ కే శ్రీనివాసులు, గుర్తింపు సంఘం ఫిట్ సెక్రటరీ సత్యనారాయణ, అధికారుల సంఘం బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్, డీజీఎం (సివిల్) అజాజుల్ల ఖాన్, డీజీఎం పంతుల, డీజీఎం (పర్సనల్) అజ్మీర్ తుకారాం, పాఠశాల హెడ్మాస్టర్ సుందర్ రావు పాల్గొన్నారు

# హరిజన సంఘం ఆధ్వర్యంలో డక్కలి కళాకారులచే జాంబవ పురాణం ప్రదర్శన

**- మాదిగ కులస్తుల పుట్టు పూర్వోత్తరాలను వివరించిన కళాకారులు.**
**- 5రోజులుగా లంబడిపల్లిలో కళాకారుల ఆట,పాట,మాట.**

**చిగురుమామిడి జనసముద్రం న్యూస్ మే 31**

:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామంలో హరిజన సంఘం ఆధ్వర్యంలో డక్కలి కళాకారులుచే జాంబవ పురాణంపై గత ఐదు రోజులుగా ప్రదర్శన చేసి బ్రహ్మ,విష్ణు,మహేశ్వర స్వాముల చరిత్రను ప్రజలకు కండ్లకు కట్టినట్లు వివరించారు.జాంబవ పురాణం అనే కథ ద్వారా ఆడుతూ పాడుతూ మాదిగ కుల పుట్టుపూర్వోత్తరాలను వివరించారు.రెడ్డి ఐక్యవేదిక





సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,యాదవ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు చందబోయిన సంపత్ యాదవ్ లు మాట్లాడుతూ డక్కలికళాకారులుక్రమక్రమంగా అంతరించిపోతున్న నేటి రోజుల్లో వారిని ప్రోత్సహించి వారి కలల ద్వారాప్రజలకువివరించడంచాలా సంతోషనీయమని కళాకారులను అభినందించారు.చాలా సంవత్సరాల తర్వాత జాంబవ పురాణం చరిత్రను చూడడం సంతోషంగా ఉందన్నారు.
అనంతరం కళాకారులను,హరిజన సంఘం నాయకులను శాలువాలు కప్పి సంపత్ రెడ్డి,సంపత్ యాదవ్ లు ఘనంగా సత్కరించారు.ఈ నాటక ప్రదర్శనలోకళాకారులుతమతమపాత్రలోజీవించారు.
ఈ కార్యక్రమంలో హరిజన సంఘం నాయకులు మంద కిష్టయ్య,బొట్ల కొమురయ్య,జిల్లెల పోచయ్య, మంద మల్లయ్య,బొట్ల స్వామి,మంద లక్ష్మయ్య, బొట్ల సంపత్,జిల్లెల విఠలయ్య,మంద మొగిలయ్య, రమేష్,మందనాగరాజు,బోట్లస్వామి,మందకుమార స్వామి,తదితరులుపెద్దఎత్తునపాల్గొన్నారు.

# బహిరంగ మార్కెట్ లో సింగరేణి విద్యుత్ జూన్ 1వ తేదీ నుండి అమలు,

**జనసముద్రం న్యూస్, జైపూర్ మే 31:**

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో సింగరేణి విద్యుత్ బహిరంగ మార్కెట్లో అమ్మకం గురించి జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సంస్థ సీఎండి శ్రీ ఎన్ బలరాం, ఇండియన్ రెవెన్యూ సర్వీస్ మరియు డైరెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనగా ఎస్టిపిపి ఈడి శ్రీ సిహెచ్ చిరంజీవి జిఎం (ఈ&ఎం) శ్రీ కె. శ్రీనివాసులు గారు పాల్గొనడం జరిగింది.
సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండి శ్రీ ఎన్ బలరాం, ఇండియన్ రెవెన్యూ సర్వీస్, దిశ నిర్దేశాలతో డైరెక్టర్ (ఈ అండ్ ఎం) శ్రీ డి సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవతో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది. ఇప్పటివరకు ఉత్పత్తి అయిన విద్యుత్ ను పవర్ పర్చేస్ అగ్రిమెంట్ ద్వారా తెలంగాణ రాష్ట్ర అవసరాల నిమిత్తం విద్యుత్తును సరఫరా చేయడం జరుగుతుందని, ప్లాంట్ లో ఉత్పత్తి అయిన విద్యుత్తులో తెలంగాణ రాష్ట్ర అవసరాలకి పోను, మిగులు విద్యుత్తును బహిరంగ మార్కెట్లో జూన్




ఒకటవ తేదీ 2025 నుండి అమ్మకానికి ఇండియన్ ఎనర్జీఎక్స్చేంజ్జాతీయసంస్థఆమోదంతెలిపిందన్నారు .ఈ సందర్భంగా ఈడి శ్రీ సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లో విద్యుత్ అమ్మకానికి సహకరించిన తెలంగాణ ట్రాన్స్కో డిపార్ట్మెంట్ వారికి మరియు తెలంగాణ డిస్కమ్స్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.
జిఎం శ్రీ కే శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ అగ్రిమెంట్ ద్వారా మన సంస్థకి ఆదాయం పెరుగుతుందని తెలియజేశారు. దీనికి కృషి చేసిన సంస్థ సీఎండి శ్రీ ఎన్. బలరాం , సింగరేణి డైరెక్టర్లకు ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఈ &ఎమ్) శ్రీ డి సత్యనారాయణ రావు , డైరెక్టర్(ఆపరేషన్) శ్రీ ఎల్వి సూర్యనారాయణ డైరెక్టర్ (పి పి అండ్ పా) శ్రీ కే వెంకటేశ్వర్లు గారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవగా ఎస్టిపిపి ఏజీఎం(ఫైనాన్స్) శ్రీ మురళీధర్ , ఏజీఎం (ఈ అండ్ ఎం) శ్రీ మదన్మోహన్ పాల్గొనడం జరిగింది.

# ఘనంగా పుణ్య శ్లోక రాజమాత అహేల్యా బాయ్ యీ హుల్కర్ జన్మదిన వేడుకలు

**మల్కాజిగిరి, జనసముద్రం న్యూస్ 31 మే..**

పుణ్య శ్లోక రాజమాత అహేల్యా బాయ్ యీ హుల్కర్ 300 వ జన్మదిన వేడుకలు సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గం ,గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వాణినగర్ లో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సూర్నర్ లక్ష్మణరావు మాట్లాడుతూ మొగులుల కాలంలో నేలమట్టం చేసిన అనేక దేవాలయాలను పునర్ నిర్మించారు. కాశీ విశ్వనాథ్ మందిర్, సోమనాథ్, పూరి జగన్నాథ్, హరిద్వార్, ప్రయాగ్రాజ్,





ఓంకారేశ్వర్, శ్రీశైలం, అనేక జ్యోతిర్లింగాలతో పాటు. అనేక దేవాలయం లను నిర్మించడం జరిగింది. మణికర్ణిక ఘాట్ పాటు అనేక ఘాట్లు చెరువులు నిర్మించారు 28 సంవత్సరాల సుదీర్ఘ పాలనలో వ్యవసాయ అభివృద్ధి తో పాటు అనేక సామాజిక కార్యక్రమాలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వాసంశెట్టి శ్రీనివాస్, బాలసుబ్రమణ్యం, వెంకట్ కిషోర్, స్వర్ణలత, సచిన్, ఆనంద్, వెంకట్ యాదవ్, బండారి రవి, అమర్, పెంటయ్య, దేవదాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పొట్టోల శ్యామ్ గౌడ్

**యాదాద్రి భువనగిరి జిల్లా**
**(మే.31)జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కొలను లక్ష్మా రెడ్డి కుమారుడు భాస్కర్ రెడ్డి - అనూష ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,నాయకులు మేగోటి ప్రశాంత్,



యూత్ కాంగ్రెస్ నాయకులు కొలను నిఖిల్ రెడ్డి,కొలను కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిజాయతి కి మరో పేరు అటవీ శాఖ ఉద్యోగి అబ్దుల్ రెహమాన్.

**- స్వంత జీతంతో పేద విద్యార్థులకు సేవ, పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యం.**
**- ఉన్నత ఉద్యోగం చేస్తూనే, వ్యవసాయం పైన మక్కువ.**

**జనసముద్రం న్యూస్, ఏటూర్ నాగారం, మే 31.**

సాధారణ ఉద్యోగి స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగినా కూడా తనలో ఉన్న సేవా భావాన్ని ఏమాత్రం మరుగున పడనీయకుండా తన వంతు కృషి చేస్తూ పేదరికం జయించలేక చదువుపై మక్కువ చూపించే విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడమే అతని లక్ష్యం. అటవీ శాఖలో అబ్దుల్ రెహమాన్ 2005లో ఉద్యోగం సాధించి వివిధ స్థాయిలలో తన ఉద్యోగ ప్రయాణాన్ని కొనసాగించడం, సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన అబ్దుల్ రెహమాన్ ఖమ్మం జిల్లా వాసి. ఇతను చిన్నపాటి నుండే సమాజం లో జరిగే కుల వివక్ష పట్ల అసహనము కలిగిన వ్యక్తి. కులాల పేరుతో జరిగే విబేధాల పట్ల అసహనం పొందే వారు. చదువుకుంటే సమాజం లో మార్పు తేవచ్చు అని, ఉన్నతమైన చదువు ఎంఎస్సీ బీఈడీ చదివి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో సెక్షన్ ఆఫీసర్ గా 2005 ఉద్యోగం సాధించడం జరిగింది. తర్వాత రెంజర్ గా 2022 ప్రమోషన్ పొందారు. ఆ తర్వాత 2024 లో ఏటూరునాగారం లో సౌత్ రేంజ్



ఆఫీసర్ గా బాధ్యతలు తీసుకోని, అడవిలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా యువత పైన ప్రత్యేక దృష్టి సారించి అలాగే ప్లాస్టిక్ నిషేధం చేస్తూ, ఆదివాసులను చైతన్య పరుస్తూ, చదువు మాత్రమే పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయి అని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం లు కల్గిస్తూ, జీతం కోసం కాకుండా, ఆశయం కోసం పని చేస్తూ తన దైన ముద్ర వేసుకుంటున్న ఏటూరునాగారం సౌత్ రేంజ్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్ ప్రజల మన్ననలు పొందుతున్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ మే 31**

మహబూబాబాద్ జిల్లా శాసనసభ్యులు భూక్యా మురళీ నాయక్ మహబూబాబాద్ మున్సిపాలిటీలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహబూబాబాద్ మండల, మహబూబాబాద్ మున్సిపాలిటీల సంబందించిన (194) మంది లబ్ధిదారులకు గాను రూ " కోటి 94 లక్షల 22వేల 504 రూపాయల/ - విలువగల చెక్కులను లబ్దిదారులకు అందజేసిన లిఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ ,కళ్యాణలక్ష్మి పథకాన్ని తొలుత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు ప్రపోజల్ చేశారని, అదే పథకాన్ని గత పాలకులు కొనసాగించారని కళ్యాణలక్ష్మి, షాదీముభరక్ వంటివి కాంగ్రెస్ పథకాలే అని అంతే కాకుండా గత ప్రభుత్వాల నాయకులు రాజకీయ కక్ష సాధింపుతో అర్హులైన లబ్ధిదారులకు పథకాలను అడ్డుకున్నారని అన్నారు, రానున్న కాలంలో పేదల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ పార్టీ, సీఎం ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రజల కండ్లల్లో ఆనందం చూడడమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు, గత పాలకుల నిర్లక్ష్యపు పాలన వల్ల రాష్ట్ర ఖజానాకు భారీ దెబ్బ తినటంతో తులం బంగారం అందించలేక పోతున్నామని వారి దోపిడీని ఎండగట్టి పారదర్శక పాలన అందిస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయలు

# శాలిపెట్ ప్రీమియర్ లీగ్ ట్రోఫీ ఎవరిని వరించెను

**జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం మే 31 మెదక్ జిల్లా**

చిన్న శంకరంపేట మండలం శాలిపేట గ్రామంలో శాలిపేట్ ప్రీమియర్ లీగ్ నేటి రోజున ముగియనున్నది. ఈ ప్రీమియర్ లీగ్ లో 6 జట్లు పాల్గొనగా రెండు జట్లు ఫైనల్ కు చేరుకున్నాయి. జి ఆర్ వారియర్స్, విక్టరీ వైపర్స్, ఈరోజు తలపడుతున్నాయి. ఎవరిని విజయం వరించునో అని గ్రామ యువకులు గ్రామ ప్రజలు సందేహంలో ఉన్నారు.





# స్టేట్ కన్స్యూమర్స్ ఫోరంలో విజయం సాధించిన భద్రాచలం ఎస్బిఐ ఖాతాదారురాలు

**జనసముద్రం న్యూస్ మే 31**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

భద్రాచలం ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్లో అకౌంట్ నెంబర్ 62097222 511తో భద్రాచలం కు చెందిన ఆర్ లక్ష్మి కి బ్యాంక్.తోఅకౌంట్ ఉన్నది. ఆ అకౌంట్ నుండి1,10,000 ఒక్కలక్ష పదివేల రూపాయలు ఖాతాదారుకు తెలియకుండా2019 లో అకౌంట్ నుండి ధూ దొంగిలించబడ్డాయి. అకౌంట్ అప్డేట్ చేయించుకున్న సమయంలో ఈ విషయం బయటపడింది.
వెంటనే తన అకౌంటు నుండి తనకు తెలియకుండా తన సొమ్ములు దొంగిలించబడ్డాయని బ్యాంక్ మేనేజర్కు, స్థానిక పోలీస్ వారికికంప్లైంట్ ఇవ్వడం జరిగింది. అయినా న్యాయం జరగకపోయేసరికి జిల్లా వినియోగదారుల న్యాయస్థానానికి దరఖాస్తు చేసుకోవడం జరిగింది.
సుమారు 4 సంవత్సరాలు వాదోపవాదములు జరిగిన పిమ్మట బ్యాంకు ఖాతాదారు ఆర్. లక్ష్మి కి అసలు మరియు ఇంట్రెస్ట్ తో కలిపి సొమ్మును చెల్లించాల్సిందిగా జిల్లా వినియోగదారుల న్యాయస్థానం ఆదేశించింది. బ్యాంకు వారు స్టేట్ కన్స్యూమర్స్ ఫోరం ను ఆశ్రయించగా మరి ఒకసారి పరిశీలించమని జిల్లా ఫోరంకు స్టేట్ ఫోరం ఆదేశించగా జిల్లా న్యాయస్థానం కేసును డిస్మిస్ చేయడం జరిగింది.
సొమ్ములు నష్టపోయిన ఆర్. లక్ష్మి
తనకు జరిగిన అన్యాయాన్ని పున పరిశీలించి న్యాయం చేయమని స్టేట్ కన్స్యూమర్స్ పోరాన్ని ఆశ్రయించడం జరిగింది. అనేక వాయిదాలు జరిగిన పిమ్మట న్యాయం లక్ష్మి వైపే ఉందని గ్రహించిన స్టేట్ కన్స్యూమర్స్ ఫోరం9 పర్సెంట్ ఇంట్రెస్ట్ తో బ్యాంక్ అకౌంట్ దారు ఆర్ .లక్ష్మికి సొమ్ములు చెల్లించాల్సిందిగా భద్రాచలం ఎస్బిఐ ని స్టేట్ వినియోగదారుల న్యాయస్థానం ఆదేశించింది. జిల్లా వినియోగదారుల న్యాయస్థానంలో మరియు రాష్ట్ర వినియోగదారుల న్యాయస్థానంలో సమర్థవంతంగా వాదించి తమకు న్యాయం చేసిన హైకోర్టు న్యాయవాది శ్రీ ఆర్. వి. ఎన్.ఎస్ మూర్తికి ఆర్.లక్ష్మి ధన్యవాదాలు తెలియజేసింది.
ఇంట్లో ఉంటే దొంగల భయం ఉంటుందని ప్రజలు తమ సొమ్ములను భద్రత కోసం బ్యాంకులలో దాచుకుంటారు. వినియోగదారుల సొమ్ములకు అక్కడే భద్రత లేకుంటే ఎలాగని బ్యాంకు ఖాతాదారులు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

# మెరిసే ఉత్పత్తులు.. చీకటి ఉద్దేశాలు..

## -మహబూబాబాద్ జిల్లాలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ మే 31**

మహబూబాబాద్ జిల్లా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్ ప్రోగ్రాం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, వరల్డ్ నోటొబాకోడేని ఏటా మే 31న జరుపుకుంటామని, ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యం పొగాకు వాడకం వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించడం, పొగాకు నియంత్రణ విధానము లో మార్పుల చేయడం కోసం మరియు పొగాకు నియంత్రణను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకొని ఆరోగ్యం మరియు ఆరోగ్యకరమైన జీవనం మరియు భవిష్యత్తు తరాలను రక్షించడానికి దోహదం చేస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క సభ్య దేశాలు 1987లో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవాన్ని ఏర్పాటు చేసి, పొగాకు మహమ్మారి, దాని వలన సంభవించే నివారించదగిన మరణాలు, పొగాకు ఉత్పత్తులను వాడడం ద్వారా వచ్చే వ్యాధులపైన దృష్టిని కేంద్రీకరించింది.

ఒక దేశం యొక్క పొగాకుకు సంబంధించిన ప్రస్తుత భవిష్యత్తు స్థితిని చర్చించడానికి కూడా ఈ రోజు ఒక ప్రత్యేకత గా ఉపయోగించబడుతుంది. ఉదాహరణకు పొగాకు వినియోగంలో భారతదేశం 275 మిలియన్ల పొగాకు వినియోగదారులతో ప్రపంచంలో అత్యధిక స్థాయిలో ఉంది. దేశంలో విస్తృతంగా వ్యాపిస్తున్న వ్యసనాన్ని అరికట్టేందుకు భారత ప్రభుత్వం ధూమపాన విరమణ హెల్ప్‌లైన్‌ను కూడా ప్రారంభించింది.

పొగాకు వినియోగించడం వలన మరణాలకు ప్రధాన కారణమని, దాని వినియోగదారులలో సగం మందిని అకాలంగా చంపేస్తుందని, కాని అసంక్రమిత వ్యాధులైన హృదయ సంబంధ వ్యాధులు, క్యాన్సర్, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, మధుమేహం, ఇతరములు 30 ఏళ్ల అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పెద్దలలో మొత్తం ఎన్‌సిడిల మరణాలలో14%పొగాకుకారణంగా ఉంటున్నాయి. ఈ దృష్ట్యా ప్రతి సంవత్సరం మే 31వ తేదీని



ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినంగా పాటిస్తున్నారు. ఈ సంవత్సరం ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం థీమ్ " మెరిసే ఉత్పత్తులు చీకటి ఉద్దేశాలు" ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం 31-05-2025. పొగాకును ఉపయోగించడం వలన ప్రపంచవ్యాప్తంగా దాని వినియోగదారులలో సగం మందిని చంపుతుంది, దీని ఫలితంగా ప్రతి సంవత్సరం 8 మిలియన్లకు పైగా మరణాలు సంభవిస్తున్నాయి. 7 మిలియన్లకు పైగా మరణాలు నేరుగా పొగాకు వాడకం వల్ల సంభవిస్తున్నాయి. అయితే దాదాపు 1.2 మిలియన్ మరణాలు ధూమపానం చేయనివారు సెకండ్ హ్యాండ్ పొగకు గురికావడం వల్ల సంభవిస్తాయి. 80% పొగాకు వినియోగదారులు తక్కువ మరియు మధ్య-ఆదాయ దేశాలలో నివసిస్తున్నారు, ఇక్కడ పొగాకు సంబంధిత అనారోగ్యం,మరణాల భారం ఎక్కువగా ఉంటుంది.

అన్ని రకాల పొగాకులు ఆరోగ్యానికి హానికరం, సిగరెట్, ధూమపానం అనేది ప్రపంచవ్యాప్తంగా పొగాకు వాడకం యొక్క అత్యంత సాధారణ రూపం, అయితే వాటర్ పైప్ పొగాకు, పొగలేని పొగాకు వంటి ఇతర ఉత్పత్తులు కూడా ఆరోగ్య ప్రమాదాలకు దోహదం చేస్తాయి.

ఈ నేపథ్యంలో జిల్లాలో ఈ క్రింది కార్యకలాపాలు నిర్వహించడానికి ప్రణాళిక చేసి జిల్లా లోని అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులను ఆదేశించడం జరిగినది.

జిల్లాలో సమన్వయ సమావేశాల నిర్వహణ, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం.

పోలీసు శాఖతో సమన్వయంతో సిగరెట్ అండ్ అదర్ టొబాకో ప్రాడక్ట్ ఆక్ట్ , 2003 అమలు కోసం ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టడం , సెక్షన్ 4 (బహిరంగ ప్రదేశాలలో ధూమపాన నిషేధం) మరియు సెక్షన్ 6 (విద్యా సంస్థ నుండి 100 గజాలలోపు అమ్మకాలను నిషేధించడం& పొగాకు ఉత్పత్తులను అమ్మడం నిషేధం) 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు మరియు చట్టం యొక్క సెక్షన్ 7 (చట్టబద్ధమైన చిత్ర హెచ్చరికలు లేకుండా పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై నిషేధం) చేయడం. పొగాకు ఉత్పత్తులపై హెచ్చరికలు పొగాకు వాడకం వల్ల కలిగేనష్టాల గురించిన అవగాహనను గణనీయంగా పెంచుతాయి.

పొగాకుమహమ్మారినిసమర్థవంతంగాపర్యవేక్షించడానికి మరియు పాలసీ అమలును తెలియజేయడానికి నిఘా చాలా కీలకం. పొగాకు పైన పన్నులు వేయడం అనేది అభినందనీయమైనది ,అయితే వాటిఅమలుప్రపంచవ్యాప్తంగామారుతూ ఉంటుంది. ఆరోగ్య విద్యా కార్యక్రమాలు, ప్రచారాలు,కమ్యూనిటీ ఔట్రీచ్ ద్వారా పొగాకు వాడకం వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలను గురించి సమాచారాన్ని ప్రజాలలోకి విరివిగా తీసుకెళ్లవలిసిన ఆవశ్యకత చాలావుంది అని పేర్కొన్నారు. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ..పొగాకు ఉత్పత్తులను మానివేయాలనుకునే పొగాకు వినియోగదారులకు కౌన్సెలింగ్, హెల్ప్ లైన్‌లు మరియు అవగాహన కార్యక్రమములు నిర్వహించాలని, అవగాహన పెంచడానికి,పొగాకురహితజీవనశైలినిప్రోత్సహించడానికి పాఠశాలలు, కార్యాలయాలు, కమ్యూనిటీ సంస్థలతో కలిసి పని చేయాలని, పొగాకు రహిత భవిష్యత్తునుసృష్టించడంలోప్రతిఒక్కరినిభాగస్వామ్యులను చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రామ్ఆఫీసర్స్, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సారంగం, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్,ఆరోగ్యవిద్యబోధకులుకెవిరాజు,పురుషోత్తం, శారద, ఆశ నోడల్ ఆఫీసర్ సక్కుబాయి,సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డిపిఎం నీలోహన, డిడిఎం సోమిత్,రాజ్ కుమార్, ఎర్లీ కంప్యూటర్ అరుణ్,మనోహర్, టీవీ కోఆర్డినేటర్ నీలిమ శ్వేత, అశోక్, అరుణ్, ప్రశాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం, గ్రామసభల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**- ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు**
**- వనమహోత్సవం నిర్వహణకు సిద్ధంగా ఉండాలి, జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలి**
**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ మే 31**

మహబూబాబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం పై గ్రామ రెవెన్యూ సభలు, దరఖాస్తుల స్వీకరణ, నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, వనమహోత్సవం నిర్వహణకు సిద్ధంగా ఉండాలనీ,ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలకు ఏర్పాట్లు చేయాలని, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,అన్నారు కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో డిఎఫ్ఓ విశాల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్ కృష్ణవేణి, లతో కలిసి జిల్లాలోని తహసిల్దారులతో రెవెన్యూ గ్రామసభల నిర్వహణ, రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు, వన మహోత్సవం లక్ష్యాలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు,

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా రైతులకు, ప్రజలకు న్యాయమైన, వేగమైన, సేవలు అందించాలని, ఉద్దేశంతో ప్రభుత్వం జూన్ 3 తేదీ నుండి 20వ తేదీ వరకు రెవిన్యూ గ్రామ సభలు



నిర్వహించడం జరుగుతుందని, భూ సమస్యలు పరిష్కారానికి రైతులు తమ దరఖాస్తులను ఇవ్వాలని కోరారు,

అందుకు రెవెన్యూ యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని , ప్రత్యేక హెల్ప్ డెస్క్, ఉద్యోగులను నియమించి దరఖాస్తు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలని అన్నారు,

దరఖాస్తు ఫారాలను ముందుగానే కేంద్రాలలో సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు,

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు,

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లో నిర్వహించే వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ హాజరు కానున్నట్లు తెలిపారు,

ప్రోటోకాల్ ప్రకారం పక్కాగా అమలు చేయాలని, వేడుకలకు వచ్చే అతిథులు, ప్రజల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు,

ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక ప్రసంగం సిద్ధం చేయాలని సూచించారు,



ప్రాంగణంలో శానిటేషన్, సౌండ్ సిస్టం, సాంస్కృతిక కార్యక్రమాలు షామియానాలు, చైర్స్, త్రాగునీరు, స్నాక్స్, డెకరేషన్స్, తదితర అంశాలు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి వేడుకలు విజయవంతం చేయాలని తెలిపారు,

జిల్లాలో వన మహోత్సవం నిర్వహణకు అన్ని విభాగాలు సిద్ధంగా ఉండాలని, జిల్లాకు కేటాయించిన లక్ష్యం 50. లక్షల 13 వేల, 500 కాగా అన్ని విభాగాల వారు ఈ లక్ష్యాలను వారికి కేటాయించిన ప్రకారం పక్కాగా పూర్తి చేయాలని తద్వారా జిల్లాను హరితవనంగా మార్చుటకు అందరూ కృషి చేయాలని సూచించారు,

ఈ సమావేశాలలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డీఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు,డిపిఓ హరిప్రసాద్, డిఏఓ విజయనిర్మల, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిఈఓ రవీందర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ రవి రాథోడ్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని విభాగాల జిల్లా అధికారులు, తహసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు

# 30 సంవత్సరాల కల నెరవేర్చిన ఖానాపూర్ శాసనసభ్యులు బొజ్జు పటేల్ కు పాలాభిషేకం


**ఖానాపూర్ నియోజకవర్గం**
**జనసముద్రం న్యూస్ మే 31**

ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండలం పొనకల్ నుండి బాదం పెల్లి వెళ్లే రహదారిలో కుంగిపోయి శిదిలావస్థ లో ఉన్న వంతెన కు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జు పటేల్ ఒక కోటి 54 లక్షల రూపాయలు మంజూరు చేసి కొత్త బ్రిడ్జి కోసం కేటాయించడంతో పుట్టి కూడా బాదం పెల్లి ప్రజలు ఆహర్షితులై ఎమ్మెల్యే కు పాలాభిషేకం చేశారు. 30 సంవత్సరాల నుండి ప్రభుత్వాలు మారిన రాష్ట్రాలు మారిన ఈ దారిపై ఎవరు మక్కువ చూపకపోవడం చాలా బాదేసిందని గ్రామ ప్రజలు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు



పటేల్ ప్రత్యేకంగా గుర్తించి బ్రిడ్జి పనులకు నిధులు కేటాయించడం ఆనందించదగ్గ విషయమని వారు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంత్రి సీతక్క ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు ఈ గ్రామలా ప్రజలు ఎంతో రుణపడి ఉన్నారు. అంటూ గ్రామ ప్రజలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, మండల కాంగ్రెస్ నాయకులు ఇసాక్ మాజీ ఎంపీటీసీ లు కస్తూరి భూమన్న దాముఖ కరుణాకర్ ఏఎంసీ డైరెక్టర్ బెడద సత్తయ్య బాదం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాదం రాకేష్ నాయిని రమేష్ గౌడ్ పొనకల్ గ్రామ ప్రజలు బాదం పెల్లి పుట్టిగూడ ప్రజలు పాల్గొన్నారు

# ఆపదలో ఉన్న ఆడబిడ్డకు ఆపన్నహస్తం అందించినటీ జి డబ్ల్యూ డబ్ల్యూ సి



**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మే 31**

10 రోజుల క్రితం ఒక వ్యక్తి కువైట్ నుండి తమ బంధువు, పోరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ తాడేపల్లి గూడెం కి చెందిన ధనలక్ష్మి ఒమన్ దేశం మస్కట్ లో ఒక హాస్పిటల్లో అనారోగ్యంతో తీవ్రంగా బాధపడుతుండగా, ఆమె స్పాన్సర్ విదేశీ నిబంధనల ప్రకారం రెండు సంవత్సరాల ఒప్పందం కారణంగా ఆమెను స్వదేశానికి పంపేందుకు నిరాకరిస్తున్న విషయాన్ని వివరించారు.

దీనితో వెంటనే స్పందించిన తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పాలాజీ శ్రీనివాస్ మానవతా మనోభావాలను సాటుకుంటూ వెంటనే ధనలక్ష్మి తో మాట్లాడి అనారోగ్య సమస్యలు తెలుసుకొని హాస్పిటల్స్ రిపోర్ట్స్ సేకరించి ఇండియన్ ఎంబసీకి అధికారికంగా ఫిర్యాదు చేశారు. రోజూ ఆమె ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, ఇండియన్ ఎంబసీ, ఆమెను పంపిన లేబర్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ, స్పాన్సర్‌తో నిరంతరంగా సంప్రదింపులు జరిపారు.

ప్రారంభంలో ఆమె స్పాన్సర్ ఆమెను పంపేందుకు ?1,22,000 (అనగా 500 ఒమాని రియల్స్) చెల్లించాలని ఇండియన్ ఎంబీసీ తో డిమాండ్ చేయగా, ఆర్థికంగా బలహీనమైన ధనలక్ష్మి ఆ మొత్తం చెల్లించలేనిది. పరిస్థితిని అవగాహన చేసుకున్న శ్రీనివాస్ , లేబర్ రిక్రూట్మెంట్ కార్యాలయంపై ఒత్తిడి తీసుకురావడంతో, ఎలాంటి జరిమానా లేకుండా ధనలక్ష్మి ని స్వదేశానికి పంపేలా చేశారు.

శనివారం రోజు ఆమెను ఎయిర్‌పోర్ట్‌లో స్వయంగా కలుసుకొని, కుటుంబానికి చేరేలా అన్ని ఏర్పాట్లు చేసి, ధనలక్ష్మి ని సురక్షితంగా ఇండియా పంపడం జరిగింది. ఈ సందర్భంగా ధనలక్ష్మి మరియు వారి కుటుంబ సభ్యులు శ్రీనివాస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమన్న గ్రశ్రీనివాస్ ని అభినందిస్తూ సంఘటనను గర్వంగా భావిస్తున్నాము అని వారి సేవా దృక్పథం, బాధ్యతాయుతంగా వ్యవహరించిన తీరు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుంది అని విదేశాల్లో ఆపదలో ఉన్న తెలుగువారికి ఎల్లప్పుడూ తోడుగా టీజీ డబ్ల్యూ డబ్ల్యూ సి సంస్థ ఈ విధంగానే పని చేయనున్నది అని వారు అన్నారు

# సీసీ రోడ్డు నిర్మించాలంటూ కలెక్టర్ కు ఫిర్యాదు.


## డిపిఓ నిర్లక్ష్యం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రాష్ట్ర సీనియర్ సామాజిక కార్యకర్త రాం. పద్మ

**జనసముద్రం జమ్మికుంట**
**(టౌన్) న్యూస్ ప్రతినిధి: 31 మే**

కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లో గల ఇల్లందకుంట (అపర భద్రాద్రి) మండలంలోని టేకుర్తి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మేడం కు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర సీనియర్ మహిళా సామాజిక కార్యకర్త రాం. పద్మ తెలిపారు.

టేకుర్తి గ్రామంలో గత పాలకుల నిర్లక్ష్య వైఖరి మూలంగా ఆరవ వార్డులోని రోడ్డు రోజు రోజుకు కబ్జాకు గురవుతుంది. దీనిపై పలుమార్లు జిల్లా పంచాయతీ అధికారి(డిపిఓ)కుతెలియజేసినప్పటికినీనిర్లక్ష్యంకనబరిచారు.గ్రామపంచాయతీ నిధులలో అవకతవకలు కూడా ఉన్నట్లు సమాచారం.

టేకుర్తి పంచాయతీ కార్యదర్శి, ఇల్లందకుంట ఎంపీఓ రాజేశ్వరరావు, ఎంపీడీవో లు తమ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తే ఈ పరిస్థితి దాపురించేది కాదని






అభిప్రాయం వెల్లడించారు.

ఆరవ వార్డు పోచమ్మ టెంపుల్ నుండి సర్కారు భావి వరకు గల రోడ్డు పూర్తిగా కబ్జాకు గురికావడం విశేషం. తక్షణమే ఉన్నత స్థాయి అధికారులు రోడ్డుకు కొలతలు వేసి అక్రమ కట్టడాలను తక్షణమే తొలగించి సాఫీగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని రాం.పద్మ "డిమాండ్" చేశారు.

# బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ చేయూత

## పది లక్షల చెక్ అందించిన మాజీ మంత్రి హరీష్ రావు

**జనసముద్రం న్యూస్, కోహెడ, మే 31: ( కోహెడ ప్రసాదరావు)**



సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు కూలీ లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, మాజీ మంత్రి హరీష్ రావు 10 లక్షల రూపాయల చెక్కులు బాధిత కుటుంబాలకు శనివారం అందజేశారు.

ఎలకతుర్తిలో ఇటీవల నిర్వహించిన కెసిఆర్ భారీ బహిరంగ సభకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో వెళ్లి తిరిగి వస్తున్న వాహనం ఒకటి బస్వాపూర్ సమీపంలో రాంపూర్ స్టేజీ వద్ద బండోజు గణేష్, తాడెం సారయ్యలను ఢీకొట్టగా వారు అక్కడికక్కడే మృతి చెందారు. కూలీ పనులకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతో వీరి కుటుంబాలు వీధిన పడ్డాయి. సంఘటన జరిగిన దరిమిల బీఆర్ఎస్ పార్టీ నాయకులు విషయాన్ని మాజీ మంత్రి హరీష్ రావు, స్థానిక మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆ కుటుంబాలను ఆదుకుంటామని అండగా నిలుస్తామని అప్పట్లో ప్రకటించారు. ఈ నేపథ్యంలో శనివారం మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ లు బస్వాపూర్ చేరుకొని బాధిత కుటుంబాలను పరామర్శించారు అనంతరం రెండు కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించేందుకు గాను చెక్కులను అంద చేశారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు ఈ సహాయాన్ని అందించినట్టు ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు వెల్లడించారు. బాధిత కుటుంబాలకు తమ పార్టీ అండగా ఉంటుందని అధైర్య పడవద్దు అని, భవిష్యత్తు బిఆర్ఎస్ పార్టీ దేనని ఆయన అన్నారు. ఇంకా వీరి వెంట మాజీ ఎంపీపీలు కొక్కుల కీర్తి, తిప్పారపు శ్రీకాంత్, మాజీ వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బల్దియా హైడ్రా హడల్

**- రొండో రోజు కొనసాగిన కూల్చివేతలు**
**- స్వచ్ఛందంగా నిర్మాణాల తొలగింపు హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

**జనసముద్రం ప్రతినిధి తాండూర్ ( మే 31)**



అక్రమ నిర్మాణాలపై హైడ్రామాతో తాండూరు బల్దియా అధికారులు హడలెత్తిస్తున్నారు.తాండూరు పట్టణం లోని ప్రధాన రహదారులపై అక్రమణల తొలగింపు విస్తృతంగా చెపడుతున్నారు.గత రెండు, మూడు రోజుల నుండి మున్సిపల్ సిబ్బంధి,పట్టణ పోలీసుల సహకారంతో దుకాణాల ముందు రోడ్లపైకి వచ్చిన ఆక్రమణలు తొలగిస్తున్నారు.

శనివారం ఉదయం తాండూరు పట్టణం ఇందిరానగర్ చౌరస్తా నుండి విలియమూన్ చౌరస్తా మార్గంలో నిర్మాణాలను తొలగించారు.అధికారుల తొలగింపు చర్యలకు ముందే పలువురు వ్యాపారులు తమ దుకాణాలను,డబ్బాలను, తోపుడుబండ్లను స్వచ్ఛందంగా తొలగించుకున్నారు.మరోవైపు అక్రమణల తొలగింపు విషయంలో మున్సిపల్ అధికారులు సిబ్బందీ వెనకడుగు వేయకుండా ముందుకు సాగుతున్నారు.దీంతో వ్యాపారులు,అక్రమార్కులు హడలెత్తిపోతున్నారు.ఆక్రమణాల తొలగింపుతో రోడ్లు విశాలంగా కనిపిస్తున్నాయి.

అధికారులు తీసుకున్న తొలగింపు చర్యల పట్ల ప్రజలు నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రైల్వే స్టేషన్ రోడ్డు మార్గంలో ఉన్న వ్యాపారులు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి అక్రమణల తొలగింపు కొంత సమయం ఇవ్వాలని కోరారు.ఇందుకు అధికారులు రోడ్లపైకి రాకుండా వ్యాపారాలు చేసుకోవాలని,రోడ్లపై ఉన్న నిర్మాణాలను ఆక్రమణలను ఉపేక్షించేది లేదన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram